విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 325 | శుక్రవారం 10 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 325 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 10 FRIDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00



# తిరుపతి మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల సాయం...

**కాంట్రాక్టు ఉద్యోగాలు: సీఎం చంద్రబాబు**

**తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ పంపిణీ కేంద్రాల వద్ద తొక్కిసలాట**

**ఆరుగురి మృతి... 35 మందికి గాయాలు: తిరుపతిలో చంద్రబాబు ప్రెస్ మీట్**

తిరుపతి: తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం తెలిసిందే. నేడు తిరుపతి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులపై నిప్పులు చెరిగారు. ఘటన స్థలిని స్వయంగా పరిశీలించిన ఆయన, ఆసుపత్రిలో క్షతగాత్రులను ఓదార్చారు. ఈ ఘటనలో ఇద్దరు ఉన్నతాధికారులను సస్పెండ్ చేసిన చంద్రబాబు... మరో ముగ్గురు అధికారులపై బదిలీ వేటు వేశారు. ఈ సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించిన చంద్రబాబు... కీలక నిర్ణయాలు ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున టీటీడీ ద్వారా ఆర్థికసాయం అందిస్తామని ప్రకటించారు. ఆరుగురు మృతుల కుటుంబాల్లో ఒకరికి చొప్పున కాంట్రాక్టు ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ఇద్దరికి రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం చేస్తామని చెప్పారు. వారి ఆరోగ్యం మెరుగయ్యే వరకు వైద్య ఖర్చులు భరిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గాయపడిన మరో 33 మందికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ ఘటనలో గాయపడిన 35 మందికి తిరుమలలో శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షతగాత్రులను వారి స్వస్థలాలకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. తిరుపతిలో టికెట్లు ఇవ్వడం గతంలో లేని సంప్రదాయం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. భక్తులు తిరుమలలో క్యూలైన్లలో ఉంటే దైవ చింతనలో గడుపుతారని వివరించారు. వైకుంఠ ద్వార దర్శనాన్ని 10 రోజులకు పెంచారని, ఎందుకు పెంచారో తెలియదని అన్నారు. ఏదేమైనా, మొదటి నుంచి ఉన్న సంప్రదాయాలు మార్చడం మంచిదికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ పద్ధతులు ఉండాలని అభిలషించారు. రాష్ట్రంలోని ఏ ఆలయంలోనూ అపచారం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.తిరుమల వెంకటేశ్వరస్వామి అంటే ప్రజల్లో భక్తి రోజురోజుకు పెరిగిపోతుందని అన్నారు. పవిత్ర పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకోవాలన్న భావన ప్రజల్లో అంతకంతకు పెరుగుతోందని తెలిపారు. పవిత్ర దినాల్లో దర్శనాలు సాఫీగా చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. గత నాలుగైదేళ్లుగా జరిగిన విషయాలన్నింటినీ ఒక్కొక్కటిగా చక్కదిద్దుకుంటూ వస్తున్నా మని... ప్రసాదాలు, అన్నదానం, కాటేజీలు... ఇలా అనేక అంశాలను సరిచేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ పరంగా, అధికారుల పరంగా సామర్థ్యాలు పెంచుకోవాల్సి వస్తే, పెంచుకుంటామని అన్నారు. ఈవో శ్యామలరావుకో, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికో దీన్ని ఆపాదించలేమని, వాళ్లు ఎగ్జిక్యూటివ్ లుగా, ఈయన ఛైర్మన్ గా వచ్చారు అని వివరించారు. వాళ్లు వేరే వ్యవస్థల నుంచి ఇక్కడికొచ్చారని, వాళ్లు ఇంతకుముందు ఇలాంటి జాబ్ లు చేయలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అయితే టీటీడీకి విభిన్నమైన కోణాలు ఉన్నాయని... ప్రజల మనోభావాలు, ఇతర సెంటిమెంట్లు ఉన్నాయని, ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పనిచేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు.

**తిరుపతి ఘటనలో ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసిన సీఎం చంద్రబాబు**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, ఆసుపత్రిలో క్షతగాత్రులతో మాట్లాడిన అనంతరం సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించారు. తొక్కిసలాట ఘటనకు బాధ్యులుగా ఇద్దరు ఉన్నతాధికారులను సస్పెండ్ చేశారు. డీఎస్పీ రమణకుమార్, గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డిలను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ ఘటనకు సంబంధించి మరో ముగ్గురు అధికారులపై బదిలీ వేటు వేశారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ జేఈఓ, టీటీడీ సీఎస్ఓ శ్రీధర్ గౌతమిలను బదిలీ చేశారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు తమ నిర్ణయాలు వెల్లడించారు.

# ప్రజల సమస్యలను వెలికితీయండి..


**అభివృద్ధికి సహరించండి**






రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 09 : బాపట్ల పట్టణం లోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ లో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ , డైరీలను జిల్లా కలెక్టర్ శ్రీ జె. వెంకట మురళి గారు బాపట్ల శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనస భ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ జిల్లాలో పాత్రికేయులు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయా లన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు. ప్రజా ప్రతినిధులపై ధూషణలకు వెళ్లకుండా పేద ప్రజల సమస్యలపై పాత్రికేయులు దృష్టి సారిం చాలని ఆయన సూచించారు. జిల్లాలో పాత్రికే యుల సంక్షేమానికి తమ వంతు సహకరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘు నాథ్ రెడ్డి,తాసిల్దార్ షాలిమా, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, తెలుగుదేశం పార్టీ పట్టణం అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు నరాల శెట్టి ప్రకాష్ రావు,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరాం ప్రసాద్ ,బాపట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి సురేష్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను తిట్టి చంద్రబాబు సాధించిందేముంది?: అంబటి రాంబాబు



అమరావతి:ముఖ్యమంత్రి చంద్రబాబు వైఫల్యం వల్లే తిరుపతి ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అధికారులను తిట్టి తన పనైపోయిందని చంద్రబాబు భావిస్తున్నారని... అధికారులపై కోపం చూపించి ఆయన సాధించింది ఏముందని ప్రశ్నించారు. నిర్లక్ష్యం ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు సంభవిస్తాయని అన్నారు. పవిత్రమైన ఏడు కొండలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని అంబటి చెప్పారు. తిరుమల చరిత్రలో ఎన్నడూ లేని ఘోర ప్రమాదం ఇదని అన్నారు. టీటీడీ ఈవో, జేఈవోలే ఈ ప్రమాదానికి కారణమని... వారికి టీటీడీకి సేవ చేయాలన్న దృక్పథం కన్నా టీడీపీకి సేవ చేయాలనే తపన ఎక్కువని చెప్పారు. గతంలో జగన్ తిరుమలకు వస్తానంటే పెద్దపెద్ద బోర్డులు పెట్టారని మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని కాపాడే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇంతవర కు ఏం మాట్లాడలేదని సెటైర్లు వేశారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటేనే మృతుల ఆత్మలు శాంతిస్తాయని చెప్పారు.

# క్షమించండి - ఈవో, ఏఈవో బాధ్యులు

**పవన్ కీలక డిమాండ్..**



అమరావతి: తిరుపతి ఘటన పైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పారు. తప్పు జరిగిందని.. బాధ్యత తీసుకుంటూ.. ప్రభుత్వం నుంచి క్షమాపణలు కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. టీటీడీ అధికారులు బాధ్యతగా వ్యవహరించాల్సిన సమయం లో ఇలా జరగటం బాధ కలిగించిందని చెప్పారు. ఈవో శ్యామల రావు.. ఏఈవో వెంకన్న చౌదరి మధ్య గ్యాప్ ఉందని.. ఈ ఘటనకు వారే బాధ్యులని పవన్ వ్యాఖ్యానించారు. బోర్డు ఛైర్మన్ తో సహా సభ్యులు మరణించిన వారికి బోర్డు సభ్యులు మద్దతుగా నిలవాలని పవన్ డిమాండ్ చేసారు. తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పవన్ పరిశీలించారు. స్విమ్స్ లో చికిత్స పొందుతు న్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత టీటీడీ ఈవో, ఏఈవో బాధ్యత తీసుకోవాలని పవన్ పేర్కొ న్నారు. పోలీసులు బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించారని మండి పడ్డారు. పోలీసులకు ఎలా వ్యవహరించాలో తెలియటం లేదని మండిపడ్డారు. టీటీడీలో ప్రక్షాళన జరగాలని పవన్ అభిప్రాయపడ్డారు. టీటీడీ ఈవో, ఏఈవోకు గ్యాప్ ఉందని పవన్ చెప్పుకొచ్చారు. పోలీసుల్లో కొందరు కావాలనే వ్యవహరి ంచారని తనకు ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు.ఈ సమ య ంలో అభిమానులు, పోలీసులపై పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. మనుషులు చనిపోయినా బాధ్యతగా వ్యవహరించరా అంటూ సీరియస్ అయ్యారు. ఇంతమ ంది అధికారులు న్నా ఆరుగురి ప్రాణం పోవడం సరికా దని చెప్పుకొచ్చారు. తొక్కిసలాట జరిగినా ఇప్పుడు కూడా పోలీసులు జనాలను కంట్రోల్ చేయలేరా అని ప్రశ్నించారు. ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి విఫలం అయ్యారని పవన్ మండి పడ్డారు. పోయిన ప్రాణాలు తీసుకురాలేమని.. కానీ, తప్పు జరిగిందని.. తాను తప్పించుకోవటం లేదని.. భక్తులు క్షమించాలని పవన్ అభ్యర్థించారు. అదే విధంగా మరణించిన ప్రతీ ఒక్కరి కుటుంబానికి టీటీడీ బోర్డు సభ్యులు అండగా నిలవాలని సూచించారు.

# తిరుపతి ఘటన ప్రమాదమా... కుట్రా... అనేది విచారణ జరుపుతున్నాం: హోంమంత్రి అనిత



అమరావతి: తిరుపతి తొక్కిసలాట ఘటనలో మృతి చెందినవారి కుటుంబ సభ్యు లను ఏపీ మంత్రుల బృందం ఈ మధ్యాహ్నం పరామర్శి ంచింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుపతి ఘటన ప్రమాదమా, లేక ఇందులో ఏదైనా కుట్ర కోణం ఉందా? అనేది విచారణ జరుపుతున్నామని వెల్లడించారు. తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితులకు ఎవరి వైఫల్యం కారణం అనేది సీసీ కెమెరా ఫుటేజి ద్వారా తెలుస్తుందని అన్నారు. ఈ ఘటనకు కారకులు ఏ స్థాయిలో ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని అనిత స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తామని తెలిపారు.

# తిరుమల లడ్డూని రాజకీయం చేశారు... అందుకే ఇలా జరిగింది: గుడివాడ అమర్ నాథ్



అమరావతి: తిరుపతి తొక్కిసలాట ఘటనపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తనదైన శైలిలో స్పందించారు. తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని... మృతి చెందిన కుటుంబాలకు రూ. కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూని రాజకీయం చేశారని... అందుకే ఇలాంటి విషాదకర ఘటనలు జరుగుతున్నాయని అందరూ అనుకుంటున్నారని అమర్ నాథ్ చెప్పారు. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు వైసీపీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని చెప్పారు. ప్రధాని మోదీ భజన మానేసి.. తిరుపతిలో భక్తుల సౌకర్యాల మీద దృష్టి సారించి ఉంటే ఇన్ని ప్రాణాలు పోయేవి కాదని అమర్ నాథ్ అన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడే నాయకుడు పవన్ కల్యాణ్ ఇప్పుడు ఏం చెబుతారని ప్రశ్నించారు. గతంలో సనాతన ధర్మ దీక్షను చేసిన పవన్... ఇప్పుడు ఏ దీక్ష చేస్తారో చూస్తామని అన్నారు.ఏపీకి మోదీ నిన్న ఎలాంటి హామీలు ఇవ్వలేదని విమర్శించారు. మెజార్టీ ప్రాజెక్టులన్నీ గతంలో చెప్పినవేనని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి కనీసం ఒక్క మాట కూడా మాట్లాడలేదని అమర్ నాథ్ దుయ్యబట్టారు.

రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM

# అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన భద్రత చర్యలు తీసుకుంటున్నాం



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 09 ముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా దేవాలయాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా తీసుకోవలసిన ముందస్తు భద్రత చర్యల గురించి జిల్లా ఎస్పీ గురువారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకొని ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంటుందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకో కుండా శు క్రవారం వేకువ జాము నుండే దేవాల యాల వద్ద, పరిసర ప్రాంతాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. భక్తులు తాకిడి అధికంగా ఉన్న దేవాలయాల వద్ద బ్యారికేడింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తులు తప్పని సరిగా క్యూ లైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు జరగకుండా నిఘా ఉంచాలని సూచించారు. దేవాదాయ శాఖ అధికా రులు, దేవాలయ కమిటీ సభ్యులతో సమన్వయంతో వ్యవహరిస్తూ భక్తులకు కావలసిన సౌకర్యాల ను కల్పించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. భక్తి శ్రద్దలతో దేవాలయాలకు వచ్చు భక్తులు పోలీస్ శాఖ సూచనలు పాటించాలని ఎస్పీ సూచించారు. ఒకరికొకరు తోపులాడు కోకుండా క్యూ పద్దతి పాటిస్తూ దైవ దర్శనం చేసుకో వాలని తెలిపారు. సహజంగా దేవాలయాలకు వచ్చే మహిళలు బంగారు ఆభరణాలు ధరించి వస్తుంటారని వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. దేవాలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆలయ పరిసరాలలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు జరుగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 09 : సూర్యలంక బీచ్ ని సర్వాంగ సుందరంగా, పచ్చదనంతో, ఆహ్లాదకరంగా అభివృద్ధి చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. బాపట్ల,సూర్యలంక బీచ్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యలంక బీచ్ కి రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని, ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించడానికి, సముద్ర స్థానాలకు అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారని, బీచ్ ని అభివృద్ధి పరిస్తే,, పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు.బీచ్ ని పచ్చదనంతో, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని, బీచ్ లో ఎకరానికి 160 మొక్కలు చొప్పున 7 ఎకరాల్లో 1120 కొబ్బరి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మొక్కలు నాటడానికి రూ 10 లక్షల నిధులు ఖర్చు చేస్తున్నామని, అంత మాత్రమే కాకుండా మొక్కలను పరిరక్షిం చడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి పి.గ్లోరియా, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అటవీ శాఖ అధికారి భీమయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్‌కు జిల్లా కలెక్టర్ అభయం..

## జిల్లా కార్యాలయం నిర్మాణానికి అవసరమైన భూమిని మంజూరుచేసే ప్రయత్నాంచేస్తాం జర్నలిస్టులకు సహాయ సహాకారాలు అందిస్తాం..




రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 09 : జిల్లా అభివృద్ధికి పాత్రికేయులు సానుకూల దృక్పథంతో తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ లో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాలెండర్లను డైరీలను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధాన కర్తలుగా పాత్రికేయులు పనిచేయాలని అన్నారు. పత్రికలలో ప్రజా సమస్యలపై వచ్చిన ప్రతికూల వార్తలకు ప్రభుత్వం స్పందించి తీసుకున్న చర్యలపై వివరాలు తెలియజేయడం జరుగుతుం దన్నారు. జిల్లాలో ప్రెస్ క్లబ్ కు అవసరమైన భూమిని కేటాయించడానికి త్వరలో నిర్ణయం తీసుకుం టామని ఆయన అన్నారు. జిల్లాలో పాత్రికేయుల పిల్లల కోసం పాఠశాలల్లో ఫీజు రాయితీ సౌకర్యాన్ని కల్పించామని ఆయన అన్నారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ పాత్రికేయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ జిల్లాలో పాత్రికేయులు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజే యాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు. ప్రజా ప్రతినిధులపై దోషణలకు వెళ్లకుండా పేద ప్రజల సమస్యలపై పాత్రికేయులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. జిల్లాలో పాత్రికేయుల సంక్షేమానికి తమ వంతు సహకరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తాసిల్దార్ షాలిమా, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, నరాల శెట్టి ప్రకాష్ రావు, గొల్లపల్లి శీను, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరాం




ప్రసాద్, బాపట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి బుర్రా ఆంజనేయులు వివిధ మీడియా సంస్థల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సుస్థిర జీవనోపాదుల అభివృద్దే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యం: వేగేశన



రాయల్ జర్నలిజం (కర్లపాలెం) జనవరి 09 : కర్లపాలెం మండలం కర్లపాలెం మండల సమైఖ్య ఆధ్వర్యంలో బ్యాంకర్ల సమన్వయంతో ఆర్థిక స్వావలంబన ఋణ పంపిణీ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొన్నారు. ముందుగా ప్రజలందరికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి సందర్భంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు మాట్లాడుతూ మహిళా సంఘాల సుస్థిర జీవనోపాదుల అభివృద్ధి నేటి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదరికాన్ని నిర్మూలించాలని ప్రదాన లక్ష్యంగా డ్వాక్రా సంఘాల విస్తరించి మహిళా కుటుంబాల సాలు సరి ఆదాయం లక్ష కి మించటం, నెలకు కనీసం రూ.10,000 ల ఆదాయం పొందే విధంగా సుస్థిరమైన జీవనోపాదుల కల్పనే ప్రదాన లక్ష్యంగా అందులో స్వయం సహాయక సంఘాలలోను నిరుపేద మహిళలను గుర్తించి వ్యవసాయం వ్యవసాయేతర రంగాలలో ఉన్న జీవనోపాధిని మెరుగుపరచడం, కొత్త జీవనోపాధిని గుర్తించడం, మిశ్రమ జీవనోపాధికి ప్రోత్సహించడం, ద్వారా ఉత్పత్తి చేయు వ్యాపారము, సేవలు లాంటి కార్యక్రమాలపై ఆసక్తి కల్గించి అవసరమైన ఆర్థిక నిధులు సమకుర్చుకోనుటకు బ్యాంకు,ఇతర ప్రభ్త్వ సంస్థ లనులను అనుసందానము చేసి ప్రతి మహిళా వ్యాపార,సాంకేతిక ఉత్పత్తి, సేవరంగాలలో ముందుండే విదంగా తీర్చిదిద్దటమే ప్రదాన లక్ష్యంగా





ముందుకెలుతున్న ప్రభుత్వ కలని నిజంచేసి ప్రతి మహిళా లక్షాధికారి కావాలని వివరించారు. తదుపరి బ్యాంకు ఋణము 43 సంఘాలకు రూ.7.47 కోట్లు లఖ్ పతి దిది జీవనోపాది రుణాలు 110 మందికి 1.20 కోట్లు స్త్రినిది రుణాలు 150 మంది సభ్యులకు 1.50 కోట్లు మొత్తము 10.17 కోట్ల నమోనా చెక్కు మహిళలు సంక్రాంతి శుభాకాంక్షలతో అందజేశారు ఈ కార్యక్రమం అనతరం లీడ్ బ్యాంకు మేనేజర్ శివకృష్ణ బ్యాంకు మేనేజర్ లు యూనియన్ బ్యాంక్ మానస, సి.జి.జి.బి బ్యాంక్ మురళీ కృష్ణ, ఇండియన్ బ్యాంక్ రత్నజ్యోతి లను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రంలో ఎం.ఆర్.ఓ కే.వి.బి.టి సుందరమ్మ, ఎం.పి.డి.ఓ అద్దురి శ్రీనివాసరావు, ఎ.పి.ఎం శ్రీనివాసులు రెడ్డి, మండలసమాఖ్య ప్రతినిధులు, మండల పార్టి అద్యక్షులు ఏపూరి భూపతిరావు, నక్కల వెంకట స్వామీ, కర్లపాలెం మండల జనసేన అధ్యక్షులు శ్రీకృష్ణ,మహిళా కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు సునీత,ఎం.పి.టి.సి పఠాన్, శివకోటేస్వరరావు ,రాఘవ , అకౌంటెంట్ లక్ష్మి , వి.ఓ.ఎ. లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలోని నిరుపేదలకు జీవనోపాధి కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 09 : గ్రామాలలోని నిరుపేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా జీవనోపాధి కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటం మురళి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి మండల అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని 25 మండలాలలో కేటాయించిన పనులను 100% పూర్తి చేయాలన్నారు. ప్రతి మండలంలో మొక్కలు నాటే కార్యక్రమం, కాలువ తవ్వకాలు, నీటినిల్వల ట్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలన్నారు. మండల స్థాయి అధికారులు వారి మండలాలలో రోజుకు 10 వేల154 మందితో పని చేయిస్తామని యాప్ లో డిమాండ్ పెడుతున్నారన్నారు. రోజుకు 6617 మంది మాత్రమే పనిచేస్తున్నట్లు ఎంఎంఎస్ యాప్ ద్వారా తెలుస్తుందన్నారు. జిల్లాలో 2.77 వేల లక్ష్యాలు పెట్టుకున్నామని తెలిపారు. డిమాండ్ ఇచ్చిన దానికి పనిచేసే దానికిలా వ్యత్యాసాలను గమనించి పని చేయించాలన్నారు. 10వేల పని దినాలు పనిచేస్తామని తెలిపి 6 వేల పని దినాలే చేయిస్తున్నారని అన్నారు. రోజుకు13 వేల పని దినాలు లక్ష్యంగా పెట్టుకు న్నామన్నారు. ఆరకంగా పని దినాలు కల్పించాలని అధికారులకు సూచించారు. కొన్ని మండలాల్లో పనులు ఇప్పటికీ మొదలు పెట్టలేదని వాటిని చూసుకొని పనులు ప్రారంభించాలన్నారు. 100 రోజులు పని దినాలను మండలాలలో 27,843 కుటుంబాలకు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటికే 1935 కుటుంబాలకు పని కల్పించామని అన్నారు. ప్రణాళిక ప్రకారం కుటుంబాలకు పని కల్పించిన ఎడల లక్ష్యాలను పూర్తి చేయగలమన్నారు. ప్రతి మండలంలో ఎస్సీ, ఎస్టి మరియు ఇతర కులాలకు జాబ్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సీ కులాల కుటుంబాలకు 34.46%, ఎస్టి కులాల కుటుంబాలకు 33.29%, ఇతర కులాల కుటుంబాలకు 35.04% గా పని దినాలు కల్పించాలని అన్నారు. ఇతర కులాల కుటుంబాల కంటే ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఎక్కువ పని దినాలు కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో పసువుల షెడ్డు ఏర్పాటుకు ఉన్న లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఇప్పటికీ 183 బేస్మెంట్ లెవెల్,170 గ్రౌండ్ లెవెల్లోనే ఉన్నాయని అన్నారు. నిర్దిష్ట సమయానికి పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో పంచాయతీ సెక్రటలీలు, గ్రామ సచివాలయ సిబ్బంది క్లాస్ మిత్రుల ద్వారా ఇంటింటికి వెళ్లి, గ్రామ సభలు ఏర్పాటు చేసి, బీటా టామ్ టామ్ ద్వారా తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి అందించుటలో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారిక సంప్రదించి సేకరించిన తడి పొడి చెత్తలను ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించాలన్నారు. చెత్తను కాల్చి వేయడం గానీ, రోడ్లకు ఇరువైపులా పడవేయడం గాని చేసిన యెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. నీటి కలుషితం ద్వారా డయేరియా వంటి వ్యాధులు గురైతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పైప్ లైన్ల లీకేజీలను గమనించి మరమ్మత్తులు చేయించాలన్నారు. నీటిని క్లోరినేషన్ చేసే విషయంలో మండలాల అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. పింఛన్ల పంపిణీ సమయంలో సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంనకు ఐ వి ఆర్ ఎస్ ద్వారా పింఛన్ లబ్ధిదారుల నుండి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. గ్రామ వార్డు సచివాలయ అధికారులు పింఛన్ పంపిణీ చేసే సిబ్బందితో సమీక్షలు జరిపి అవినీతికి పాల్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఐ వి ఎస్ ద్వారా ఎవరి వద్ద నుండి ఫోన్ కాల్ వస్తే అధికారులు వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకొని సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. జిల్లాలో 1124 మందికి ఆధార్ కార్డు లేవని అన్నారు. డేటాఫ్ బర్త్ లేని వాళ్ళ సంబంధిత జిల్లా రెవిన్యూ అధికారిని సంప్రదించి వారి వివరాలు తెలిపి ధ్రువీకరణ పత్రాలు పొంది ఆధార్ కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు ఉన్నవాళ్లు వెంటనే ఆధార్ కొరకు దరఖాస్తు చేసుకొని ఆధార్ కార్డు పొందాలన్నారు. ప్రతి మండలంలో తాగునీటి సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించాలని, మరుగుదొడ్ల నిర్మాణం లో లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారుల కు సూచించారు. ప్రజా సమస్యల ఫిర్యాదుల విషయంలో ఫిర్యాదులు పునరావతమవు తున్నాయని అన్నారు. ఫిర్యాదులు పునరావడం కాకుండా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.ఉమా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అద్భుతం 'ఆలయనృత్యం'




రాజమహేంద్రవరం : గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ( జిజియు- గైట్) లో జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభల రెండోరోజు ముగింపు వేదికపై నర్తనయోగి డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ పునః సృష్టి చేసిన 'ఆలయ నృత్యం' ఆగమ శాస్త్ర విధానంలో ప్రదర్శిత మైంది.దివ్యశ్రీ, చంద్రకళ, భువన, నవ్యశ్రీ,లక్ష్మీ సుందరి,రిషి హాసిని,నయనిక, భానుదుర్గ,ఆశ్రిత, అద్భుతంగా నర్తించారు.ఆగమ శాస్త్రాను గుణంగా కుంభ హారతి పట్టి చూర్ణిక పలించి పుష్పాంజలి సమర్పించారు.పంచభూత ఆవాహన నర్తనం, శ్రీశైల శబ్దం,శివ పంచముఖి లింగ నర్తన,అన్నమాచార్య కీర్తనలు అభినయించారు. సప్పా పాండిత్య ప్రతిభకు నిదర్శనంగా పట్టిన ఆలయ శిల్ప భంగిమలు,దశ హస్త శివ, పంచముఖి శివ,శ్రీనివాస వైభవం వంటి భంగిమలు,ఘట్టాలు,రస లోకాలలో విహరించేలా అద్భుతంగా ఆలయ నృత్య వైభవాన్ని చాటాయి.నవ నర్తకీమ ణులను జిజియు చాన్సలర్ చైతన్యరాజు తదితర ప్రముఖులు సత్కరించారు.

# నామినేటెడ్ పదవులకు ముస్లింలు అందరూ అర్హులే

## సల్మాన్ హుస్సేన్



మండపేట: త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల కోసం ప్రకటించే నామినేటెడ్ పదవులు వివిధ శాఖలలో ఉన్న ముస్లిం అందురూ అర్హులేనని టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర మైనారిటీ విభాగం సలహాదారు ఎంఏ అహ్మద్ షరీఫ్ ప్రకటించినట్టు తెలిపారు. ఈ ఉతర్వులు స్టేట్ అధికార పార్టీ నాయకులకు, మంత్రులకు, పార్లమెంటు సభ్యులకు, శాసన సభ్యులకు, జిల్లా పార్టి ఇన్ ఛార్జులకు, జిల్లా తెలుగుదేశం పార్టి అధ్యక్షులకు పంపినట్లు చెప్పారు. వివిధ శాఖలుగా ఉన్న నూర్ బాషా దూదేకుల, సున్ని, షియా ఇతర ముస్లిం కేటగిరి చెందిన ముస్లిం అందరు నామినేటెడ్ పదవులకు అర్హులేనని వివరించినట్టు చెప్పారు.

# ముక్కోటి ఏకాదశి కి ఏర్పాట్లు పూర్తి



మండపేట: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం మండపేట కలువ పువ్వు సెంటర్ లో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా ఆలయాన్ని అందంగా అలంకరి ంచారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి కామేశ్వ రరావు , ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పోతంశెట్టి వీర వెంకట సత్యనారాయణ (సత్తిబాబు) ల ఆద్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ దర్శనం కోసం వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి స్వామి వారి దర్శనాలు కల్పిస్తారు.

# పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీస్ జిల్లా అధ్యక్షునిగా నల్లమిల్లి విజయభాస్కరరెడ్డి



మండపేట: పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీస్ జిల్లా అధ్యక్షునిగా నల్లమిల్లి విజయభాస్కరరెడ్డి గురువారం ఎన్నికయ్యారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీస్ జిల్లా సాయి సమావేశం మండపేట కొనగళ్ళ సత్యనారాయణ పిరమిడ్ ధ్యానకేంద్రం లో జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పిరమిడ్ జిల్లాలోనీ పేరవరం గ్రామంలోనే నిర్మితం కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ జిల్లానుండి ఎన్నికైన అధ్యక్షుడు నాయకత్వంలో ధ్యానజగతి అభివృద్ధి చెందాలని కోరారు. మండపేటకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, మహాత్మాగాంధి సేవాసమితి అధ్యక్షుడు నల్లమిల్లి విజయభాస్కరరెడ్డిని జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. నల్లమిల్లి విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ విశ్వవ్యాప్త పిరమిడ్ గురువు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ ఆశీస్సులతో పిరమిడ్ మాస్టర్స్ అందరూ ధ్యానం శాఖాహారం ఉపయోగాలను అన్నివర్గాల ప్రజలకు మరింత చేరువ చెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రముఖ పిరమిడ్ మాస్టర్స్ బోనగిరి సత్యసుధ, పులగం లక్ష్మి, వానపల్లి నాగేశ్వరరావు,వల్లూరి వీర వెంకట సత్యనారాయణ చౌదరి, గొల్లవిల్లి నాని, వానవల్లిపాలెం గురువు ఋష్యేంద్ర మరియు 80మంది ధ్యానులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం

బాపట్ల: బాపట్ల పాఠశాల విద్యార్థులు మంచి నాణ్యమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి విద్యా ర్థులకు పిలుపునిచ్చారు. గురు వారం స్థానిక బాపట్ల మున్సిపల్ హైస్కూల్ లో అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల మున్సిపల్ హై స్కూల్ పాఠశాలలో విద్యార్థులకు అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేసి న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విద్యార్థులందరూ వినియో గించుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ ,బాపట్ల రెవిన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, తహసీల్దార్ షలీమా, అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు వెన్ను కోట సురేష్, వంగ పాటి శివ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంస్కృతికి నిదర్శనం

## శ్రీ అగస్త్యలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు: ఆకట్టుకున్న రంగవల్లులు

## విద్యార్థులను అభినందించిన డైరెక్టర్ డి.ఎన్.ఆర్







కాకినాడ జనవరి 9 : తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి నిదర్శనమని శ్రీ అగస్త్య విద్యాసంస్థల డైరెక్టర్, సీనియర్ ఫిజిక్స్ ఫ్యాకల్టీ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డి.ఎన్.ఆర్ ) తెలిపారు. కాకినాడ శాంతినగర్ లోగల శ్రీ అగస్త్య వశిష్ట క్యాంపస్ లో సాయంత్రం వరకు సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ ఉత్సవాలను ప్రారంభించిన డిఎన్ఆర్ మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి సాంప్రదాయలలో భాగమైన సంక్రాంతి విశిష్టతను, తెలుగు వారి సాంప్రదాయాలను పిల్లలకు తెలియజేయడానికి ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రంగవల్లులు, సంక్రాంతి పిండి వంటలు, గాలిపటాల పోటీలు భోగి మంటలు వంటివి నిర్వహించడం అభినందనీయం అన్నారు. తెలుగువారు ఎక్కడ ఉన్నా మన సంస్కృతిని సాంప్రదాయాలను గౌరవిస్తారని, తెలియజేశారు. పాఠశాల స్థాయిలో సంస్కృతి పట్ల అవగాహన కలుగజేసేందుకు ఏర్పాటుచేసిన ఈ సంబరాల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అగస్త్య వశిష్ట క్యాంపస్ ప్రిన్సిపాల్ పద్మజ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు, మ్యాథ్స్ ఫ్యాకల్టీ శ్రీ పల్లవి, విద్యాసంస్థల ప్రిన్సిపాల్, సీనియర్ ఫ్యాకల్టీ, స్కూలు అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాత్రికేయుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నా...

## ప్రెస్ క్లబ్ సన్మాన సభలో ఎమ్మెల్యే నల్లమిల్లి...





అనపర్తి : తెల్లారితే కలం, లోగోలు చేత పట్టుకుని సమాజ సమస్యల పట్ల తీసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే క్రమంలో పాటుపడుతున్న పాత్రికేయుల సంక్షేమానికి తాను, కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహా టీవీ రిపోర్టర్ సత్తి శ్రీనివాస్ రెడ్డి (మహా శీను) సారధ్యంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని పాత్రికేయులు ఉచిత రీతిని సత్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గడచిన ఆరు నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తన సీటు విషయమై డోలాయమాన పరిస్థితి ఏర్పడినప్పుడు మీడియా అంతా నాకు అండగా ఉండి ముందుకు నడిపిన విషయాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానన్నారు. నైతిక మద్దతు తెలుపుతూ సీట్ విషయంలో తాను పడిన ఇబ్బందులను ప్రతినిత్యం ప్రజల ముందుకు తీసుకువెళ్లడంలో మీడియా సలిపిన కృషికి ఎప్పటికీ రుణపడి ఉంటాను అన్నారు. సీనియర్ రిపోర్టర్ కర్రి సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి విలేకరులకు చట్టబద్ధంగా అందాల్సిన ఇళ్ల స్థలాలు, ప్రెస్ క్లబ్ నిర్మాణం తదితర అంశాలను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సమక్షంలో ప్రస్తావించగా ఆయన స్పందిస్తూ వెబ్ చానల్స్ సోషల్ మీడియా పేరుతో నియోజకవర్గంలోనే భారీ సంఖ్యలో విలేకరులు ఉన్నట్టు తమ దృష్టికి వచ్చిందని అందరికీ ఇవ్వడం సాధ్యం కాదని మీరే ఒక కమిటీగా ఏర్పడి ఒక ప్రామాణికతను నిర్దేశిం చుకుని జాబితాను రూపొందించి నాకందించాలని అధికారులతో మాట్లాడి ఇళ్ల స్థలాలు విషయం సాకారం చేస్తానని హామీ ఇచ్చారు. పాత్రికేయులుగా పనిచేస్తున్న వారికి ఏ అవసరం వచ్చినా తాను ఉపయో గపడతానన్నారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని సీనియర్ పాత్రికేయులు దుర్గ శ్రీ రామ్ మూర్తి, ఈనాడు మాస్టారు, వార్త శ్రీను, సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి, ఆంధ్రజ్యోతి శ్రీనివాసరెడ్డి (బుజ్జి), ఈనాడు కృష్ణారెడ్డి చింత వీర రాఘవరెడ్డి పాత్రికేయ బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు, దేశం పార్టీ నేత దత్తుడు శ్రీను, వైజాగ్ శ్రీను, చింత సురేష్ రెడ్డి, టీవీ9 గోపి, గంగాధర్ రెడ్డి, మణికంఠ రెడ్డి, ఆంధ్ర జ్యోతి కొండ, జెమిని ఆదిరెడ్డి, ఐ న్యూస్ రమేష్, ప్రైమ్ నైన్ శ్రీను, లైసెన్స్ శేఖర్ లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా రు.300 వేతనం పొందే లాగా ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలి

## ఫీల్డ్ అసిస్టెంట్లు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు వి. ఆర్ .కృష్ణ తేజ వెల్లడి



ఏలూరు, జనవరి , 9: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులు అర్హులైన ప్రతివారు పొందేలాగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్షేత్రసహాయకులు కృషిచేయాలని పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు వి.ఆర్. కృష్ణతేజ తెలిపారు. గురువారం స్థానిక క్రాంతి కళ్యాణమండపంలో జిల్లాస్థాయి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్షేత్రసహాయకుల శిక్షణా కార్యక్రమానికి కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో చేపట్టే ఉపాధిపనులకు అర్హులైన ప్రతి వారికి పనికల్పించే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని క్షేత్ర సహాయకుల పనులు గ్రామంలో ఎంతగానో ప్రాముఖ్యతను సంచరించుకుంటుందని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం ప్రణాళిక ప్రకారంగా పనులు చేపట్టాలి అన్నారు. ఒకే రోజు రాష్ట్రంలో 13 వేల 326 గ్రామ పంచాయితీల పరిధిలో గ్రామ సభల ద్వారా పనులను గుర్తించడం ప్రపంచంలోనే రికార్డ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లెపండుగ ద్వారా రూ. 4,500 కోట్లుతో 3,500 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు, బిటి రోడ్లు, మరమ్మతులను చేపట్టడం జరిగిందని అన్నారు . రాష్ట్రంలో మూడు నెలలలో12500 గోకులాలను పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. ఏలూరు జిల్లాలో ఉపాధిహామీ పనుల నివేదిక ప్రకారం మట్టిపనిచేసే ఎన్ఆర్ఇజిఎస్ కూలీలు పొందుతున్నవేతనం వివరాలను తెలుసుకొని మరింత ఎక్కువ వేతనం పొందేల జిల్లాలో ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ ద్వారా అవగాహన పెంచుకొని పనులు చేపట్టడం లో మంచి ఫలితాలను పొందడానికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశం ప్రతి కూలీకి రూ. 300 లు వేతనం పొందే లాగా ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్వహించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఫీల్డ్ అసిస్టెంట్లు చేపట్టే ఫిష్ పాండ్, అమృత్ సరోవర్, ఛానల్స్, కెనాల్ లైన్ ప్లాంటేషన్, గోకులం, ఫార్మా ఫాంట్స్, కందకాలు, బెంచ్ టెర్రసింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లుగా మీరు అందించే సేవలు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ శిక్షణా తరగతుల ద్వారా ఉపాధిహామీ పనులకు సంబంధించిన మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని ఉత్సాహంతో గ్రామాల్లో ఉపాధిహామీ పనులు విరివిగా చేపట్టి కూలీలకు రూ. 300 లు వేతనం అందేలాగా కృషిచేయాలని పేర్కొన్నారు.శిక్షణ కార్యక్రమంలో క్షేత్ర సహాయకుల విధులు బాధ్యతలు, జాబ్ కార్డ్ ముఖ్య సూచనలు, పనికి దరఖాస్తు, శ్రమశక్తి సంఘాల ఏర్పాటు, జాతీయ చరవాణి పర్యవేక్షణ వ్యవస్థ, మస్టర్ నిర్వహణ, డిమాండ్కు తగ్గట్టు అనుసరించవలసిన వ్యూహం, కందకాలు పీటర్ కాలువలు చెరువు కట్టల పునరుద్ధరణ పనుల వివరణ నమోదు రిజిస్టర్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.సమావేశంలో ఈజీఎస్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి డైరెక్టర్ వైవి షణ్ముఖ కుమార్, ఎడిషనల్ కమిషనర్ పంచాయతీరాజ్ మల్లెల శివప్రసాద్, ఏలూరు ప్రాజెక్టు డైరెక్టర్ దోమ కే వెంకట సుబ్బారావు, జడ్పీ సీఈవో సుబ్బారావు, డిఆర్డిఏ పిడి డాక్టర్ విజయ రాజు, డిపిఓ కె . అనురాధ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు ఏ పురుషోత్తమరావు డి దామోదర్ రావు పి శ్రీదేవి, జిల్లాలోని ఎం జి ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సేవల్లో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యం



**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, రెవిన్యూ సదస్సుల్లో అందిన అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత**

**విధి నిర్వహణలో సమర్ధతచూపే తహాశీల్దార్లకు ర్యాంకింగ్**

**రెవిన్యూ అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



**ఏలూరు,:**భూముల రీ సర్వేకు సంబంధించి అర్జీలను ప్రణాళిక బద్ధంగా జనవరి 31లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు జిల్లా కలెక్టర్. ఈ మేరకు రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి తో కలిసి రెవిన్యూ అధికారులతో కలెక్టర్ వెట్రి సెల్వి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, భూసేకరణ, రీ సర్వే, నిషేధిత భూములు, కోర్టుకేసులు తదితర అంశాలపై రెవిన్యూ అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపర్చుకొని శాఖ ప్రతిష్టను పెంచేందుకు బాధ్యతాయుతంగా కృషిచేయాలన్నారు. పనితీరు కనపరిచే తహాశీల్దార్లకు ర్యాంకింగ్ ఇస్తామని, ఉత్తమ తహాశీల్దార్లను సత్కరిస్తామన్నారు. ఎలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. రెవిన్యూ సేవల్లో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ, భూసేకరణ అంశాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వచ్చిన అర్జీల పరిష్కారానికి సంబంధించి అర్జీ దారుడు తెలుపుకునే వారిపట్ల మర్యాదపూర్వకంగా ఉంటూ.. వారి సమస్యను శ్రద్ధగా విని ఆ అర్జీని సామరస్యంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యాన్ని సహించేదిలేదని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ లో అందిన పిర్యాదులను ఎటువంటి పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ ఉండేందుకు ఎంతమాత్రం వీలులేదని స్పష్టం చేశారు. గ్రామ రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి, ఈవిషయంలో అర్జీ పరిష్కారంలో దీర్ఘకాలిక సమయం తీసుకోకుండా సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఫ్రీ హెూల్డ్ భూములు, 22 ఎ నిషేధిత జాబితాలోని భూములకు సంబంధించి ప్రభుత్వం నిర్ధేశించిన ప్రో ఫార్మా ప్రకారం ఖచ్చితమైన సమాచారంతో నివేదిక సమర్పించాలని ఆమేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి తదితర శాఖల సమన్వయంతో ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ కాలనీలను పరిశీలించి ఖాళీ స్థలాల వివరాలను నెలాఖరు లోపు సమర్పించాలన్నారు. జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ.. భూ రీసర్వే, రెవిన్యూ సదస్సుల్లో అందిన అర్జీల పరిష్కారం, ఫీ హెూల్డ్ అసైన్డ్ భూములు, ఎలియేషన్ కేసులు, కోర్టు కేసులు, మ్యూటేషన్స్, ఆర్ఓఆర్ అప్పీలు, రివిజన్ పిటీషన్స్ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో వివిధ సమస్యల పరిష్కారం కోసం 6,453 అర్జీలు రాగా వాటిలో ఇప్పటికే 3,312 అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు. మిగిలినవి ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోగా నూరుశాతం అర్జీలు పరష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రెవిన్యూ సదస్సులను సమర్ధవంతంగా నిర్వహించిన రెవిన్యూ అధికారులను ఆమె అభినందించారు.

**రెవిన్యూకు సంబంధించి వివిధ అంశాల్లో ప్రతిభ కనబరచిన తహసిల్దార్లకు ర్యాంకింగ్‌లు:**

గత నవంబరులో జరిగిన రెవిన్యూ అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పేర్కొన్న విధంగా రెవిన్యూకు సంబంధించి వివిధ అంశాల్లో ప్రతిభ కనబరచినవారికి ర్యాంకింగ్ లను ప్రకటించారు. ఇందులో మొదటి ర్యాంక్ భీమడోలు తహాశీల్దారు రమాదేవి, మొదటి ర్యాంకును సాధించగా చింతలపూడి, పెదపాడు మండల తహాశీల్దార్లు ప్రమద్వార, కృష్ణ జ్యోతి ద్వితీయ, తృతీయ ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా మొదటి ర్యాంకు సాధించిన భీమడోలు తహాశీల్దారు బి. రమాదేవికి బెస్ట్ ఫెర్ ఫార్ఫార్మింగ్ మెమెంటో అందించి శాలువాతో కలెక్టర్ వెట్రి సెల్వి సత్కరించారు. సమావేశంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డిఓలు అచ్యుత అంబరీష్, ఎం.వి. రమణ, సర్వే ఎడి ఎస్ హెచ్ యండి అన్సారీ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి, డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్.ఎస్. రాజు, జిల్లాలోని అన్ని మండలాల తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## 18న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**జడ్పీ సీఈవో పి. నారాయణమూర్తి**

**విశాఖపట్టణం,**జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ అధ్యక్షతన స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో ఈ నెల 18వ తేదీన సర్వసభ్య సమావేశం జరగనుందని ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి. నారాయణమూర్తి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సర్వసభ్య సమావేశం ఉదయం 10.30 గంటల నుంచి సమావేశ మందిరం వేదికగా కొనసాగుతుందని సభ్యులు, అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు.

## పేద ప్రజలకు జీవనోపాధిని కల్పించడానికి ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కె . వెట్రి సెల్వి**



**ఏలూరు,**ఉపాధి కూలీలకు రోజువారి వేతనం 300 రూపాయలు అందే విధంగా ఏలూరు జిల్లాలో పనులు చేపట్టే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వె ట్రి సెల్వి అన్నారు. గురువారం స్థానిక క్రాంతి కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పథకం నిర్వహణపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్. కె. వె ట్రి సెల్వి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో చేపడుతున్న పనులు కోరిన వారందరికీ పని కల్పించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి రోజువారి వేతనం 300 రూపాయలు పొందే విధంగా ప్రణాళిక ప్రకారం పనులు కేటాయించుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు సంబంధించిన సమాచారానికి పూర్తిస్థాయిలో అందించడానికి రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన ప్రముఖులు ఉపాధి హామీ పథకం పై స్పష్టమైన అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ శిక్షణ ద్వారా మీకున్న సమస్యలు, సందేహాలను, నివారించుకుని విధుల నిర్వహణలో పొరపాటు లేకుండా నాణ్యతతో కూడిన పనులు చేపట్టి గ్రామాల్లో



ఉన్న పేద ప్రజలకు, రైతులకు మీ ద్వారా మంచి జరిగేలాగా కృషి చేయాలని అన్నారు. మన జిల్లా ఉపాధి హామీ పథకం వేతనాల చెల్లింపులో తక్కువ సొమ్ము పొందుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున పథకం యొక్క ముఖ్యమైన మార్గదర్శకాలను పనులు చేపట్టే విధానాలు తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ ఫీల్డ్ అసిస్టెంట్ లకు సూచించారు.శిక్షణా కార్యక్రమంలో ఈజీఎస్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి డైరెక్టర్ వైవి షణ్ముఖ కుమార్, ఎడిషనల్ కమిషనర్ పంచాయతీరాజ్ మల్లెల శివప్రసాద్, ఏలూరు ప్రాజెక్టుఎం డైరెక్టర్ డ్వామా కె.వెంకట సుబ్బారావు, జడ్పీ సీఈవో సుబ్బారావు, డిఆర్డిఏ పిడి డాక్టర్ విజయ రాజు, డిపిఓ కె . అనురాధ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు ఏ పురుషోత్తమరావు డి దామోదర్ రావు పి శ్రీదేవి, జిల్లాలోని ఎం జి ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కరించిన దరఖాస్తులను ఆడిట్ చేస్తాం

**రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిష్కరించాలి**

**12 లోగా పైలెట్ గ్రామాల సరిహద్దులను ఖరారు చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్**



**విజయనగరం:** రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతీ దరఖాస్తును తప్పనిసరిగా, సానుకూలంగా పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన రెవెన్యూ అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తాసీల్దార్లు పరిష్కరించిన ప్రతి దరఖాస్తును ఆడిట్ చేస్తామని చెప్పారు. సదస్సుల్లో మొత్తం 6846 దరఖాస్తులు రాగా, వీటిలో 4924 దరఖాస్తులు రెవెన్యూ కు సంబంధించినవే అని చెప్పారు. ఈ దరఖాస్తులను పరిష్కరించితే జిల్లాలో రెవెన్యూ పరమైన సమస్యలన్నీ దాదాపు పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. కోర్టులనుంచి ప్రత్యేకంగా ఏమైనా ఆదేశాలు ఉన్నవి మినహా, వివాదాలు ఉన్న భూములను కూడా పరిష్కరించవచ్చునని సూచించారు. రీ సర్వే కోసం ప్రతీ మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామాల సరిహద్దులు, ప్రభుత్వ భూముల హద్దులను ఈ నెల 12 లోగా ఖరారు చేయాలని ఆదేశించారు. ఫ్రీ హెూల్డ్ భూముల వివరాల ఆన్లైన్ నమోదు ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసారు. ప్రతీ ఫైలు ఈ ఆఫీసులో మాత్రమే పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు జెసి సేతు మాధవన్ మాట్లాడుతూ, పైలెట్ గ్రామాల సరిహద్దులను ఖరారు చేసే విషయంలో సర్వేయర్లు తీవ్ర జాప్యం చేస్తున్నారని మండి పడ్డారు. రీసర్వే, రెవెన్యూ సదస్సులు, రీ సర్వే పీజీఆరెస్, ఫ్రీ హెూల్డ్ భూములకు సంభందించి సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్డీవోలు డి.కీర్తి, రామ్మోహన్, సత్యవాణి, కెఆర్ఆర్సి ఎస్డిసి మురళీ, సర్వే ఏడి రమణమూర్తి, తహసీల్దార్లు, సర్వేయర్లు, డిటీలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపడతాం

**తరచుగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తిస్తాం : జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్**

**విజయనగరం,**జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసు, రవాణా, జాతీయ రహదారుల సంస్థలతో కలిసి పకడ్బందీ చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. ఆయా రహదారులపై తరచుగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల కారణాలను శాస్త్రీయంగా అంచనావేసి వాటిని నివారించేందుకు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చర్యలు చేపడతామన్నారు. గుర్తుతెలియని వాహనాలు ఢీకొన్న ఘటనల్లో గాయపడిన, మరణించిన వారికి సహాయం అందించేందుకు ఉద్దేశించి ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలపై నమోదైన కేసుల వివరాలను, ఏ ప్రాంతాల్లో అధికంగా ఈ కేసులు నమోదవుతున్నాయనే అంశాన్ని కలెక్టర్ తెలుసుకున్నారు. జాతీయ రహదారులపైనే ఈ తరహా కేసులు అధికంగా వస్తున్నాయని పోలీసు అధికారులు వివరించారు. గొట్లాం వద్ద జాతీయ రహదారి కూడలిలో తగినంత వెలుతురు లేకపోవడంతో ప్రమాదాలకు ఆస్కారం కలుగుతోందని అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రతి నెలా సగటున ఆరు నుంచి ఏడు గుర్తు తెలియని వాహనం ఢీకొన్న కేసులు




నమోదవుతున్నట్టు చెప్పారు. గుర్తుతెలియని వాహనం ఢీకొని గాయపడిన లేదా మరణించిన ఘటనల్లో బాధితులకు నెల రోజుల్లోగా పరిహారం అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు సహాయం అందించే జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో నలుగురు బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఆమోదించారు. ఈ ఘటనల్లో మృతులకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు పరిహారం అందిస్తూ ప్రభుత్వం జి.ఓ. జారీచేసినట్లు జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈ మేరకు మృతులు బొబ్బిలి మండలం కలవరాయికి చెందిన పాము సింహాచలం కుటుంబానికి, గజపతినగరం బంగారమ్మపేటకు చెందిన బోని అప్పలనాయుడు కుటుంబానికి, తెర్లాంకు చెందిన గొండేల ఆదినారాయణ కుటుంబానికి రూ.2 లక్షల వంతున మంజూరుచేస్తూ జిల్లాస్థాయి కమిటీలో ఆమోదం తెలిపారు. గాయపడిన రామభద్రపురం మండలం పాడివాని వలసకు చెందిన పిన్నింటి శ్రీను కుటుంబానికి రూ.50 వేలు మంజూరు చేసేందుకు కమిటీలో ఆమోదం తెలిపారు.జిల్లా స్థాయి కమిటీ సభ్యుడు మజ్జి అప్పారావుకు చెందిన రోడ్ సేఫ్టీ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలపై రూపొందించిన బ్యానర్‌ను, రోడ్డుభద్రతపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన ప్లకార్డ్ ను జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, అదనపు ఎస్.పి. సౌమ్యలత, డి.ఆర్.ఓ శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓలు, డి.ఎస్.పి.లు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు రామ్మోహన రావు, సత్యవాణి, కీర్తి, విజయనగరం, బొబ్బిలి, చీపురుపల్లి డి.ఎస్.పిలు శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, రాఘవులు, జిల్లాస్థాయి కమిటీ సభ్యులు మజ్జి అప్పారావు, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ పరిపాలన అధికారి పి.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గంగిరెద్దుకు క్యూఆర్ కోడ్.. జనరేషన్ మారింది గురూ



అమరావతి : ప్రస్తుత జీవన విధానంలో మానవ జీవితం డిజిటల్ యుగం వైపు ఎంతో స్పీడుగా పరుగులు పెడుతుంది. మార్కెట్లో మనం ఏది కొనాలన్నా డిజిటల్ చెల్లింపులు తప్పనిసరిగా మారిపోయిన పరిస్థితి మనం చూస్తున్నాం. మన నిత్యం తాగే పాల బిల్లు దగ్గరనుంచి కిరాణా, కరెంట్, పాన్ షాప్ ఇలా ఉప్పుకి పప్పుకి ఇలా ఎక్కడైనా సరే స్మార్ట్ ఫోన్ లో యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులకు అలవాటు పడిపోయాం. ప్రస్తుత పరిస్థితుల్లో యాచకులకు సైతం ఇవ్వాలన్న జేబులో చిల్లర ఉండని పరిస్థితి. ఈ పరిస్థితి కేవలం పట్టణాలకే కాక పల్లెలకు సైతం స్పీడ్ గా పాకిపోయింది. దాంతో మారిన ప్రపంచానికి తగ్గట్టుగా అందరూ డిజిటల్ పేమెంట్లవైపు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలోనే పల్లెల్లో పండుగలకు ఊరూరా తిరిగే వేషదారుల సైతం యూపీఐ స్కానర్లను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలోనే రాబోతున్న సంక్రాంతికి సందడి చేసే డూ డూ బసవన్నలు సైతం యుపిఎస్ స్కానర్లతో ప్రత్యక్షమవడం అందర్నీ ఆశ్చర్యం కలిగిస్తుంది.ఏలూరు జిల్లా ఇరిగేషన్ కార్యాలయంలో సిబ్బంది సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. సంబరాలలో భాగంగా విచిత్ర వేషధారణలు, రంగురంగుల రంగవల్లులు, సంబరాలు స్పెషల్ ఎట్రాక్షన్ గా గంగిరెద్దు ఆటలను ఏర్పాటు చేశారు. అయితే ఆ గంగిరెద్దు యజమాని దాని కొమ్ములకు యూపీఐ స్కానర్ ఏర్పాటు చేశాడు. దాంతో ఆ డూడూ బసవన్న ప్రదర్శన చూసి ఆనందించిన సిబ్బంది దానికి ఏదో ఒకటి చేయాలనే ఆలోచనతో ఆ యూపీఐ స్కానర్ ద్వారా నగదు బదిలీ చేశారు. అలా ఉద్యోగులు స్కానర్ ద్వారా గంగిరెద్దుకు డిజిటల్ చెల్లింపులు చేయడం ఆసక్తికరంగా మారింది. ఆ స్కానర్ ఏర్పాటుచేసిన ఆ గంగిరెద్దు యజమాని మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎవరి వద్ద చిల్లర డబ్బులు ఉండడం లేదని, గతంలో గంగిరెద్దు విన్యాసాలు చూసిన వారు కరెన్సీ నోట్లను కానుకలుగా ఇచ్చేవారని ప్రస్తుతం నగదు బదిలీ డిజిటల్ పేమెంట్ల రూపంలోకి మారిపోవడంతో కొంతకాలంగా గంగిరెద్దు విన్యాసాలకు వెళ్లినప్పుడు నగదు రాక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, అందుకనే తాము కూడా విన్యాసాలు చేసే గంగిరెద్దుకు యుపిఐ స్కానర్ ఫిక్స్ చేసామని చెప్పారు. దీంతో ఎవరికి తోచినది వారు స్కానర్ ద్వారా డబ్బులు ఇస్తున్నారని ఇది తమకు సంతోషంగా ఉందని చెబుతున్నాడు. ఏది ఏమైనా డిజిటల్ చెల్లింపులు పెరిగిన నేపథ్యంలో మరికొద్ది కాలంలో కాగితాల ద్వారా తయారయ్యే కరెన్సీ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పలువురు భావిస్తున్నారు.

## పండగకు ఊరెళ్లేవారికి పోలీసులు సూచనలు.. ఫాలో అవ్వకపోతే మీకే నష్టం



అమరావతి : తెలుగు ప్రజల పెద్ద పండుగ సంక్రాంతి. కొత్త ఏడాదిలో మొట్టమొదట వచ్చే పండుగ. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి చేరి ఆనందంగా ఉండే సమయం. అందుకే రైతు, కూలీ, ధనిక, పేద అనే తేడా లేకుండా ఉన్నంతలో అందరూ సంతోషంగా ఈ పండుగను జరుపుకుంటారు. ఈ సమయంలోనే వివిధ రకాల కళాకారులు బయటకు వస్తారు. గంగిరెద్దులవారు, చెంచులు, హరిదాసులు ఇలా రకరాల వేషధారులు పండుగ వేళ ఇల్లిల్లూ తిరుగుతూ వారిచ్చే దానాలు తీసుకుంటూ దాతలకు ఆశీర్వాదాలు ఇస్తుంటారు. అంతటి విశిష్టమైన పండుగకు వివిధ ప్రాంతాల్లో ఉన్నవారంతా సొంతూళ్లకు వెళ్తారు. అలా సొంతూళ్లకు వెళ్లేవారికి తెలంగాణ పోలీసులు ఓ హెచ్చరిక చేస్తున్నారు.ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య ఇతరత్రా వ్యవహారాలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఈ పండుగకు ప్రత్యేకంగా సొంతూళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో ఆనందంగా గడుపుతుంటారు. ఈ కారణంగా నగరాల్లో సగానికిపైగా ఇళ్లకు తాళాలు వేసి ఉంటాయి. ప్రజలు సొంతూళ్ల బాట పట్టడంతో నగరాల్లోని పలు ఏరియాలు జనాలు లేక నిర్మానుష్యంగా కనిపిస్తుంటాయి. ఇదే అదునుగా దొంగలు తమ చేతికి పనిచెబుతారు. ఇళ్ల తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతుంటారు. ఈ నేపథ్యంలో పండుగ సమయాల్లో సొంతూళ్లకు వెళ్లే వారికి తెలంగాణ పోలీసులు కీలక సూచనలు చేశారు.దొంగల నుంచి తాళం వేసిన మీ ఇంటిని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, వాటి పనితీరును పరిశీలించుకోవాలని, ఇంట్లో లైట్లు వేసి వెళ్లాలని, బంగారం, నగదు వంటి విలువైన వస్తువులు ఇళ్లలో ఉంచవద్దని, తాళం వేసిన సంగతి తెలియకుండా కర్టెన్ వేసి ఉంచాలని, పక్కింటివారికి సమాచారం ఇవ్వాలని, బీరువా తాళాలు ఇళ్లలో పెట్టవద్దని పోలీసులు సూచనలు చేశారు. ఊరెళ్లే వారు తమ అడ్రస్, ఫోన్ నెంబర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని, విలువైన వస్తువులు ఇళ్లలో ఉంచవద్దని, వాహనాలను రోడ్డు బయట కాకుండా ఇంటి ఆవరణలో పార్క్ చేసుకోవాలని, సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకుంటూ ఉండాలని తదితర సూచనలు చేశారు. ఈ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో ట్రెండింగ్‌గా 'లొట్టపీసు'.. ఈ చెట్టు గురించి తెలుసా? అద్భుత ఔషధ గుణాలు

హైదరాబాద్: హైదరాబాద్ ఫార్ములా ఈ కారు రేస్ కేసు నేపథ్యంలో తెలంగాణ పొలిటికల్ సర్కిల్‌లో ఓ పదం ట్రెండింగ్‌గా మారింది. ఆ పదమే లొట్టపీసు. ఇదో లొట్టపీసు కేసని కేటీఆర్ సహా.. బీఆర్ఎస్ నేతలు అంటుంటే.. లొట్టపీసు కేసయితే విచారణ ఎదుర్కోవచ్చు కదా అని ప్రత్యర్థి పార్టీల నేతలు కౌంటర్ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలోనే లొట్టపీసు అనే పదం ట్రెండింగ్‌లో మారగా.. అసలేంటి పదమని దాని గురించి తెలియని వాళ్లు గూగుల్‌లో వెతికేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'లొట్టపీసు' కథేంటో ఇప్పుడు తెలుసుకుందాం.'కోయ్.. కోయ్.. కోడ్నిని కోయ్' అనే పాట రెండు తెలుగు రాష్ట్రాల్లో ట్రెండింగ్‌గా మారిన సంగతి తెలిసిందే. ఓ చర్చి ఫాస్టర్ పాడిన ఈ పాట న్యూ ఇయర్‌కు ముందు ఓ ఊపు ఊపేసింది. ప్రస్తుతం ఆ పాటపై యువత రీల్స్ కూడా చేస్తూ సోషల్ మీడియాలో రచ్చ రేపుతున్నారు. ఇదే కోవలో పొలిటికల్ సర్కిల్‌లో ఓ పదం ఇప్పుడు ట్రెండింగ్‌గా మారింది. హైదరాబాద్ ఈ ఫార్ములా రేసు కేసు హాట్ టాఫిక్‌గా మారగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏ?1గా చేర్చి ఏసీబీ విచారణకు పిలిచిన విషయం తెలిసిందే.అయితే ఈ కేసు 'లొట్టపీసు' కేసంటూ కేటీఆర్ పలుమార్లు కొట్టిపారేశారు. కేటీఆర్, హరీష్, కవితతో సహా.. పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు 'అదొక లొట్టపీసు కేసంటూ' పలు వేదికల్లో వ్యాఖ్యానించారు. అది లొట్టపీసు కేసయితే.. విచారణను ధైర్యంగా ఎదురుకోవచ్చు కదా అని కాంగ్రెస్, బీజేపీ నేతలు కౌంటర్ ఇస్తారు. దీంతో లొట్టపీసు అనే పదం తెలంగాణ పొలిటికల్ సర్కిల్‌లో ప్రస్తుతం ట్రెండింగ్‌గా మారింది. దీంతో అసలు లొట్టపీసు అంటే ఏంటో తెలియని చాలా మంది గూగుల్‌లో సెర్చ్ చేస్తున్నారు. పల్లె వాతావరణంలో పుట్టి పెరిగిన వారికి లొట్టపీసు అనేది సుపరిచితమే అయినా.. పట్టణాల్లోని వారికి మాత్రం అదొక కొత్త పదంగా మారిపోయింది. దీంతో అసలేంటీ లొట్టపీసు అని గూగుల్‌లో తెగ సెర్చ్ చేస్తున్నారు. అసలు లొట్టపీసు అంటే ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.లొట్టపీసు అనేది ఓ చెట్టు పేరు. కాన్వాల్వ్ ఫ్యామిలీకి చెందిన ఈ లొట్టపీసు చెట్లను ఆంగ్లంలో మార్నింగ్ గ్లోరీ అంటారు. దీని సైంటిఫిక్ పేరు ఐపోమి యా కార్నియా. ఈ మొక్కలు ఎక్కువగా చెరువులు, కాలువలు, కుంటలు, నీరు ఉండే ప్రాంతాల్లో పెరుగుతాయి. ఈ మొక్క కాండం తెల్లని పూతతో లొట్ట(కాండం లోపల ఖాళీగా బోలుగా ఉంటుంది) మాదిరి ఉండడం వల్ల దీనికి లొట్ట పీసు చెట్టు అనే పేరు వచ్చింది. వీటి కాండం విరిస్తే విరగకుండా రబ్బర్ మాదిరిగా సాగుతుంది. కాండాన్ని గిల్లితే పాలలాంటి ద్రవం వస్తుంది. కాబట్టి తెలుగు రాష్ట్రాల్లో ఈ మొక్కను రబ్బరు మొక్క, లొట్ట పీసు మొక్క, పాల సముద్రపు మొక్క అంటూ రకరకాల పేర్లతో పిలుస్తారు.



**ఈ చెట్టులో ఎన్నో ఔషద గుణాలు, ఉపయోగాలు**

పిచ్చి మొక్కగా భావించే ఈ మొక్కలో ఎన్నో ఔషద గుణాలు ఉంటాయి. లొట్ట పీసు మొక్కలో ఉండే పాలు తేలు విషానికి విరుగుడులా పనిచేస్తాయి. చర్మం మీద తామర వంటి చర్మ వ్యాధులు వచ్చినప్పుడు ఈ పాలు రాస్తే తగ్గిపోతుంది. మనుషులను కుట్టే దోమలను, పంటల దిగుబడిని దెబ్బతీసే దోమలను ఈ మొక్క ఆకుల నుంచి వచ్చే పొగతో నివారించొచ్చు. లొట్ట పీసు మొక్కలను కాగితం తయారీలోనూ వినియోగిస్తారు.రైతులు లొట్టపీసు చెట్ల ఆకులను నీడలో ఎండబెట్టి.. గో మూత్రంతో కలిపి సేంద్రియ ఎరువులా ఉపయోగిస్తారు. పల్లెల్లో ఈ కట్టెలతో ఇళ్లకు దడిగా, (కంపౌండ్ వాల్ మాదిరిగా) పశువుల కొట్టాలకు రక్షణ గోడగా కట్టుకునేవారు. ఎండిపోయిన లొట్టపీసు కట్టెలను వీపునకు కట్టుకొని పిల్లలు ఈత నేర్చుకునేవారు. ఇలా ఈ లొట్టపీసు చెట్టు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

# తిరుపతికి జగన్ - బాధితుల కోసం కీలక నిర్ణయం..!



అమరావతి : తిరుపతిలో చోటు చేసుకున్న తొక్కిసలాట పైన పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటన పైన ఇప్పటికే ప్రధాని సహా పలువురు ముఖ్య నేతలు స్పందించారు. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. పెద్ద సంఖ్యలో గాయాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వైకుంఠ ఏకాదశి దర్శన టోకెన్ల జారీ కోసం ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. కాగా, బాధితులను పరామర్శించేందుకు జగన్ తిరుపతి వెళ్తున్నారు. కీలక నిర్ణయం తీసుకున్నారు.

బాధితులకు పరామర్శ

తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఆస్పత్రులకు మరణించిన వారి బంధువులు చేరుకున్నారు. జరిగిన ఘటన పైన రెండు కేసులు నమోదయ్యాయి. ముఖ్య మంత్రి చంద్రబాబు తిరుపతికి రానున్నారు. బాధితులను పరా మర్శించనున్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్ తిరుపతికి వెళ్లాలని నిర్ణయిం చారు. జరిగిన ఘటన పైన ఇప్పటికే జగన్ స్పందించారు. బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ఈ ఘటన పైన వైసీపీ ముఖ్య నేత.. మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన స్పందిస్తూ.. టీటీడీ అధికారుల తీరును తప్పు బట్టారు. మరణించిన కుటుంబాలకు రూ కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు.

తిరుపతికి జగన్

ఇక, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం దేశ వ్యాప్తంగా చర్చ కు కారణమైంది. ఈ సమయంలో జగన్ తిరుమలకు వెళ్లాలని ప్రయత్నించారు. కాగా, డిక్లరేషన్ వివాదంతో ఆగిపోయారు. ఇక, ఇప్పుడు తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడిన వారిని పరామర్శించటం తో పాటుగా బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ సాయంత్రం జగన్ తిరుపతిలో బాధితులను కలవనున్నారు. ఘటన పైన విచారణ కు వైసీపీ డిమాండ్ చేస్తోంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి.. క్షతగాత్రులకు జగన్ పార్టీ తరపున ఆర్ధిక సాయం ప్రకటించే అవకాశం ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు.

బాధితుల కోసం

అటు టీడీపీ, ప్రభుత్వం సైతం మరణించిన వారికి పరిహారం ప్రకటించేందుకు సిద్దమైంది. మరణించిన వారికి ఒక్కో కుటుంబానికి రూ 25 లక్షల వరకు ఇవ్వాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతి పర్యటన వేళ ఈ ఘటన పై విచారణకు ఆదేశించటంతో పాటుగా కీలక అధికారుల పైన చర్యలు తీసుకుంటారని సమాచారం. దీంతో, ఇప్పుడు సీఎం చంద్రబాబు పర్యటన.. ఇటు జగన్ తిరుపతికి వస్తున్న వేళ కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ఆ నిర్ణయమే కొంప ముంచిందా : టీటీడీ కీలక అధికారిపై వేటు..!




అమరావతి : తిరుపతిలో విషాదం దేశ వ్యాప్తంగా అందరినీ కలిచి వేసింది. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం వచ్చిన భక్తులు టీటీడీ - అధికారుల వైఫల్యం కారణంగా ప్రాణాలు కోల్పోయారు. వైకుంఠ ద్వార దర్శనం గురించి పదే పదే ప్రచారం కోసం ప్రకటనలు చేసిన ఛైర్మన్.. టీటీడీ ముఖ్య అధికారులు ముందస్తు ఏర్పాట్లలో విఫలమయ్యారు. ఈ ఘటన వేళ ఛైర్మన్ ..టీటీడీ అధికారుల అనుభవ రాహిత్యం స్పష్టంగా కనిపించింది. టోకెన్ ఉంటేనే దర్శనం అనే నిర్ణయం ఈ ఘటనకు కారణం గా భావిస్తున్నారు. టీటీడీ కీలక అధికారి పై కఠిన చర్యలకు ప్రభుత్వం సిద్దమైనట్లు సమాచారం.

ఘటన వెనుక

తిరుపతిలో జరిగిన విషాదం పైన సాధారణ ప్రజానీకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శనం గురించి కొద్ది రోజులుగా టీటీడీ ఛైర్మన్.. ఈవో, అదనపు ఈవో పోటీ పడి మీడియా ముందు కు వచ్చారు. టోకెన్ ఉన్న వారినే దర్శనానికి అనుమతి ఇస్తామని చెప్పుకొచ్చారు. తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య.. జారీ చేయాలని నిర్ణయించిన టోకెన్ల సంఖ్య.. ఈ అంచనాల్లో అధికారుల అనుభవ రాహిత్యం బయట పడింది. అదే విధంగా టోకెన్లు జారీ చేసే కౌంటర్లలో సమయాలు, నిర్వహణ విషయంలోనూ ముందస్తు చర్యలు లేవు. గతంలో ఇదే విధంగా కౌంటర్లు ఏర్పాటు చేసినా.. ఎక్కడా ఎవరూ ప్రాణాలు కోల్పోలేదు. తొక్కిసలాట ఘటనలు ఉన్నాయి.

కొరవడిన సమన్వయం

ఇక, ఘటన జరిగిన తరువాత పోలీసులు, టీటీడీ యంత్రాంగం అవసరమైన రీతిలో స్పందించ లేదనే విమర్శలు ఉన్నాయి. ఎస్పీ వచ్చే వరకూ డిఎస్పీ సహా స్థానిక పోలీసులు పరిస్థితికి అనుగు ణంగా చర్యలు తీసుకోలేదని చెబుతున్నారు. ఘటనా స్థలికి వచ్చిన ఈవో శ్యమలా రావు స్పందిం చిన విధానం పైన విమర్శలు ఉన్నాయి. ఘటన పై మీడియా ప్రశ్నిస్తుంటే థాంక్యూ చెప్పి వెళ్లిపోయారు. ఇక, ఛైర్మన్ ఈ ఘటన పైన స్పందించిన తీరు పైన సోషల్ మీడియాలో విమర్శలు కనిపిస్తున్నాయి. ఛైర్మన్ ఈ ఘటన అధికారులదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఈ ఘటన పైన ప్రభుత్వానికి ప్రాధమిక నివేదిక అందింది.

కీలక అధికారి పై వేటు

ముందు నుంచి ప్రణాళికా బద్దంగా వ్యవహరించక పోవటమే ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఇదే సమయంలో టీటీడీ, ప్రభుత్వ యంత్రాంగం మధ్య సమన్వయం లోపించింది. దీంతో, నిఘా వర్గాల నుంచి ముఖ్యమంత్రి సమాచారం సేకరించారు. ఈ మధ్నాహ్నం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ తిరుపతికి రానున్నారు. బాధితులను పరామర్శించటం తో పాటుగా పరిహారం ప్రకటించే అవకాశం ఉంది. అదే విధంగా టీటీడీలో కీలక స్థానంలో ఉన్న ఒక అధికారి పైన చర్యలకు రంగం సిద్దమైనట్లు చెబుతున్నారు. పూర్తి స్థాయి విచారణకు ప్రభుత్వం ఆదేశించే అవకాశం ఉందని సమాచారం.

# Brace up for battle royal

As the Election Commission officially announced the schedule for Delhi's upcoming assembly elections, the stage is set for what promises to be a hard-fought, three-cornered contest. Polling for the 70 assembly seats in Delhi will take place on February 5, with the results to be declared on February 8. This election is poised to be a high-stakes battle between the incumbent Aam Aadmi Party (AAP), the Bharatiya Janata Party (BJP) and the Congress, each bringing its own strategies, narratives and issues to the forefront. Under the leadership of Arvind Kejriwal, AAP is looking to secure a third consecutive term in Delhi. The party, which has enjoyed overwhelming success in the last two elections, is fiercely campaigning for a 'hat-trick.' Kejriwal, whose party has transformed the political landscape of Delhi since its formation in 2012, is betting on his track record of governance and what he calls the 'politics of work.' AAP's focus remains on welfare programmes such as free electricity, water and healthcare, while the party claims its tenure has been marked by development and transparency. With the slogan "Phir layenge Kejriwal," AAP has launched a campaign centred around a positive vision for the future, contrasting its achievements with the BJP's focus on divisive politics. However, AAP's victory is far from assured. Despite its dominance in the previous two elections, the party now faces mounting challenges. AAP has been dogged by corruption allegations, a point of attack that the BJP has effectively capitalised on.For the BJP, this election is a do-or-die contest. The party, under the leadership of Prime Minister Narendra Modi, has mounted an aggressive campaign aimed at ousting Kejriwal and the AAP from power. The BJP's central theme revolves around anti-incumbency, accusing AAP of corruption and failing to address the capital's development needs. Prime Minister Modi, at the forefront of the BJP's attack, has called the AAP government an 'AAP-da' (disaster) and criticised its inability to offer a vision for Delhi's growth. Modi's rhetoric positions the BJP as the party of national progress, while framing Kejriwal's leadership as an obstacle to Delhi's future. The BJP's strategy is two-fold: discredit the AAP's governance while appealing to voters' desire for change. The Congress, once the dominant force in Delhi, is now a distant third. After losing power in the capital in 2013, the party has been trying to rebuild its political base, which has been severely eroded by both AAP and BJP. However, this time the party is determined to make its presence felt in the elections. Given the deepening polarisation, high stakes and aggressive strategies on all sides, the 2025 Delhi Assembly elections are shaping up to be a politically charged, hard-fought, and closely contested battle. Voters will have to choose between a legacy of governance under AAP, a vision for change from the BJP, and the prospect of stability from the Congress, making this election one of the most bitterly fought yet interesting to the core.

# Stop Blaming, Start Aiming


Blame is an easy escape when life doesn't go as planned, but it's also a barrier to personal growthEvery man is the architect of his own life; hence one can easily say that we all try to make our lives just the way we want them to be, however, when something goes wrong, we immediately start looking out for someone or something to blame instead of changing ourselves to better the situation. It's a fact that we all spend too much of our time and energy in finding people to blame for all the problems in our life. But why do we need to blame someone?Because we want to redeem ourselves of the guilt of doing something wrong by justifying it, therefore internally we pass on the responsibility of our behaviour to a person, situation or an external factor. Doesn't that sound very normal? Well!!! It may be to the majority of us, but while playing this game of blaming, we forget that as per the Law of Karma, the one who changes himself first is the one who gets the gift of happiness. Hence if we are seekers of peace and happiness, then we have to change ourselves and not wait for others to do so. Blaming others happens due to a lack of vision to recognise and accept our faults and laziness in making amendme nts.Gradually it becomes a habit of lethargy in a royal disguise. Usually, we blame others for our misery because we feel that things



could have been better if the other person behaved properly with us, but we fail to understand the very fact that every action has an opposite and equal reaction, hence instead of looking at self, we always struggle to set the opposite person right.When we are unable to find someone to blame, we end up blaming the situation. However, while doing so, we forget the fact that all the situations in our life are our creations, hence according to Karma Philosophy whatever we are experiencing currently is the result of an action, word or thought manifested sometime earlier. And now when it is time for us to repay, we should readily do it with courage & settle our karmic account to experience a burden-free state of mind. Right? When the above two factors i.e. blaming someone or something don't work, the despaired human soul goes to the extent of blaming the Almighty because he feels that since everything in the world happens by the will of the Supreme, his plight is also an outcome of God's desire. Quite funny, isn't it? But we all indulge in such pastime activity daily. Remember ! We all are actors who fall under the law of karma & perform actions to derive fruit out of it. Almighty never gets a share out of it.As our teacher & guide, HE can teach, and make us understand, but HE cannot appear in the exam for us. Hence, we have to take all the tests of life by ourselves with full confidence. For a spiritual aspirant, unpleasant situations are examinations of life that are necessary to elevate one's spiritual stage & help in leaping forward in self-progress. Hence, we must not miss the opportunity to snap the web that we have all created with rationalization. Whether we fail or pass in these examinations doesn't matter much, what counts is the courage & vigour with which we face these examinations. For spiritual evolution, the habit of blaming is one of the major obstacles simply because the first rule of spirituality is observing one's self and not the others.Hence it is very important to take responsibility for the experiences we undergo & make a conscious effort to do the right and be honest and accountable to ourselves because deceiving ourselves will only take us further away from spiritual liberation. So!! Stop blaming and start aiming because when you blame others, you give up your power to change.

# Mahakumbh 2025: A spiritual confluence of faith, wisdom and Sahaj Smriti Yog

The Mahakumbh invites millions to experience a celestial confluence of rivers, spirituality and wisdomThe Mahakumbh at Prayagraj, commencing on January 13, 2025, promises a celestial confluence of rivers, minds, and spirituality. This ancient gathering is a tribute to India's cultural and spiritual heritage, drawing millions of pilgrims and seekers worldwide. This year, the Mahakumbh assumes greater significance as it hosts a 'Samagam' (gathering) of seers and spiritual leaders to discuss Guru Nand Kishore's book, Sahaj Smriti Yog (An Impactful Form of Yoga and Meditation) and his teachings on Sanatan Dharma, spirituality and meditation.Sahaj Smriti Yog, founded by Guru Nand Kishore of the Darpan Foundation, transcends being a meditation technique; it is a journey to self-realisation. It guides individuals to transition from clear thinking to transcending thought, unveiling inner peace and clarity. Guruji emphasises that rediscovering one's true self involves uncovering innate purity and harmony.In Sahaj Smriti Yog, Guruji delves into the alignment of this practice with the eternal principles of Sanatan Dharma, which sees truth as timeless and unchanging. The Mahakumbh's spiritual energy provides an ideal setting for this exploration. Guru Nand Kishore's interpretation of Sanatan Dharma



underscores timeless wisdom, essential for spiritual pursuits. He highlights Guru Parampara (the lineage of spiritual masters) as vital for spiritual evolution, stating, "Sanatan Dharma offers solutions before problems arise-a clarity achievable through meditation or Samadhi." This wisdom, he explains, allowed ancient seers to provide fearless counsel to rulers.Central to Sahaj Smriti Yog is the Guru's role as a mirror reflecting the seeker's inner self. Guru Nand Kishore asserts that true Gurus cannot self-proclaim; they are identified by seekers who trust their guidance.He warns against false spiritual leaders, emphasising that genuine Gurus help dissolve ego, a prerequisite for enlightenment. Trust, he stresses, forms the foundation of the Guru-disciple relationship-a value modern society must urgently rediscover.The philosophy of Sahaj Smriti Yog is rooted in simplicity and universality, making it accessible to all. Unlike practices advocating detachment, it encourages embracing life's responsibilities fully. Transformation arises not by escaping reality but by engaging with it deeply and meaningfully. This approach fosters spiritual growth while remaining grounded in daily life.The practice is built on three principles: understanding, experiencing, and feeling. Understanding cultivates self-awareness through intelligence and emotions. Experiencing transforms life's events into opportunities for growth. Feeling connects practitioners with ultimate reality, transcending superficial existence to access profound essence.What sets Sahaj Smriti Yog apart is its non-coercive nature. It doesn't demand rigorous discipline or thought suppression but gently guides the mind to a state of deep peace and harmony. Practitioners effortlessly rediscover inner stillness and clarity.Guru Nand Kishore's vision extends to societal harmony. The Darpan Foundation and its ashram in Noorundumalai, Tamil Nadu, embody this philosophy. The ashram is a sanctuary for exploring Sahaj Smriti Yog principles, emphasising sustainability and holistic living. Guruji advocates conscious choices, such as supporting locally grown food, to nourish both individuals and the planet.The Mahakumbh provides an unparalleled platform for spiritual exchange. The 'Samagam' on Sahaj Smriti Yog will explore trust, humility, and spiritual growth.Guru Nand Kishore's teachings offer a roadmap for resolving global conflicts by fostering trust and reducing ego-driven blindness. He believes peace begins with personal transformation, replacing arrogance with clarity and humility.As humanity faces division and mistrust, Guruji's Sahaj Smriti Yog serves as a beacon of hope, offering paths to personal enlightenment and collective harmony. The Mahakumbh amplifies this message, inviting individuals from all walks of life on a transformative journey.Through the lens of Sahaj Smriti Yog, the Mahakumbh celebrates eternal spirituality, where ancient wisdom meets contemporary relevance. It calls humanity to embrace simplicity, sustainability, and spiritual clarity. As millions gather at Prayagraj to witness the confluence of rivers, Sahaj Smriti Yog reminds us that true peace begins within. Guruji's words, "Clarity gives you power," encapsulate the transformative potential of this timeless practice. Let Mahakumbh 2025 be a milestone in redefining spirituality for a harmonious world.

# India's forests: Gains, gaps and the way forward

The report underscores the need for robust monitoring, effective execution of plantation drives and third-party certification of carbon stock to meet India's climate commitmentsForest Survey of India has been releasing biannual reports on the status of Indian forests. The last report was released on December 31, 2021, and the current report which was due in December 2023, has been released after a year's delay. The highlight of the report is that total forest cover has been increased from 7,15,187 square km (2021 assessment) to 7, 15,343 square km (current assessment), which is now 21.76 per cent of the total geographical area of the country. Also, the tree cover, which comprises trees along the linear infrastructures and also in agricultural fields up to one hectare is increased by 1289 square km, which is 3.41 per cent of the total geographical area of the country. The net increase of forest cover and tree cover is 1445 square km in two years period till 2023.The increase in forest cover is a meager 156 square km. Among the states that have gained maximum increase in forest cover are Uttar Pradesh, Rajasthan, Chhattisgarh and Odisha. A maximum decrease in forest cover has been noticed in Madhya Pradesh, Karnataka, Ladakh and Nagaland. Recorded Forest / Green Wash areas (RFA/GW) are the forests in control of the forest department. While Mizoram, Odisha, Karnataka, West Bengal and Jharkhand have added in RFA/GW areas and the forest cover has increased, Tripura, Telangana, Assam, Andhra Pradesh and Gujarat have lost. It indicates that states are losing their recorded forests. Villages on the fringes of the forests have been burning tree growth and occupying forest land with the support of local leaders and to claim it under the Forest Rights Act, of 2006. Improper implementation of the Forest Rights Act, of 2006 can be attributed to the reason for the loss of forests for agriculture. All the states have been taking up ambitious plantation programmes to increase forest cover and tree cover. The degraded forest areas are being planted regularly.Taking a conservative estimate, a minimum of 18,000 square km area is being planted annually in the country; should it not be reflected in this report? How can we justify a 7 square km increase in two years in RFA? It only indicates that deforestation and degradation are taking place at the same pace, we are planting the areas. Such an important report should contain an assessment of the success of plantations across the states. Forest cover outside RFA has increased in Gujarat, Bihar, Kerala, Uttar Pradesh and Assam, while it has been lost in Madhya Pradesh, Rajasthan, Arunachal Pradesh, Andhra Pradesh and Maharashtra. Loss of cover outside RFA is on account of the failure of the administration of the Revenue department of the state. States should put greater vigil on such forests.These are the carbon sinks and in the era of a warming world, we cannot afford to plunder tree growth even outside RFA. The bright spot in the report is the success of the agroforestry programme. Most states have lost forest cover, but have gained in tree cover. This means that tree planting programmes on private lands/ community lands have been largely successful. Trees on government lands can be cut and destroyed, but the same cannot be done on private lands. In this period of two years, very dense forests increased by 3465.12 square km, while moderately dense forests and open forests have decreased by 1043.23 square km and 2480.11 square km respectively. Forest departments' efforts in taking up plantations in open and degraded areas appear to have shown some success. A large chunk of open and degraded areas has been re-stocked, which has pushed it into the very dense forest category.But a simple arithmetic indicates that 58 square km of forests have been lost. Most probably, several small plots taken from forests on the fringes of the villages must have been encroached on for agriculture and eventually community members had an intention to claim rights over it. Decadal changes in forest cover in Western Ghats eco-sensitive areas have also been brought out in the report. It is found that 58.22 square km of cover is lost in ten years. How can we forget the 30th July tragedy that struck Wayanad, Kerala? Nearly 500 humans were buried under landslide debris when they were asleep.It also damaged roads, bridges, buildings and human houses. Landslides in portions of Karnataka and Maharashtra across the Western Ghats have disrupted lives and livelihoods. Losing 58 square km in ten years means losing nearly 6 square km annually. We need to mend our ways and cannot afford to lose any tree growth in such eco-sensitive areas. Mangroves in the country along the coastline protect against tsunamis, cyclones and Sea surges of any kind. The report indicates that out of 4991 square km of mangroves 7.5 square km is lost in two years. While Andhra Pradesh and Maharashtra together have added 25 square km of mangroves, Gujarat has lost 36 square km. On the western coast Gujarat is the most vulnerable state against frequent and destructive cyclones, how can it afford to lose such a big chunk of mangrove forests?Other coastal states are reportedly expanding their mangroves by taking up large-scale planting, but the report does not show any increase. There has to be an enquiry as to why mangrove plantation programs are failing. Another highlight of the report is that the growing stock of carbon in the forests is 7285 Mt, and comparing it with the 2021 report there is an increase of 81.5 Mt in two years. Thus our forests are adding 40.75 Mt of carbon annually, which is like 149 Mt of CO2 equivalent annually. Comparing it with the report of 2005, the growth in forests has created a carbon sink of 2.29 billion tons of CO2 equivalent compared to the 2005 level.To contain the average global rise in temperature within 1.50 Celsius, we have committed in our nationally determined contribution to achieve a carbon sink of 2.5 to 3.0 billion tons of CO2 equivalent by 2030 in response to the Paris Climate Accord of 2015. We are on course to achieve the target well before 2030. I suppose we need a third-party assessment for carbon stock in our forests. Carbon credit has been quite a contentious issue and in several annual climate conferences, UNFCCC has failed to find a resolution. However, for the first time at Baku CoP 29, a resolution has been achieved. It has allowed countries to trade carbon credits – certified reductions of carbon emissions at prices determined as a consequence of emission caps imposed.It has also been agreed that the operations of the carbon market would be supervised by the UN body. Strict UN control is needed, as a project proponent in the developed nation can pay for an afforestation project to absorb 1000 tons of CO2 in a developing nation where trees fail to put in desired growth and are unable to sequester the entire quantity of carbon credited. Therefore, the carbon sink created by us through our interventions in forest growth needs certification from the UN body. The report in future should take into account the plantation programs each state is implementing and measure the change in the cover concerning the success/ failure of plantations.

# Donald Trump's H-1B dilemma


As President-elect Donald Trump prepares for his second term, the debate over H-1B visas for skilled foreign workers is heating upAs the US President-elect Donald Trump prepares to take office on January 20, he faces a unique challenge. The issue of immigration and the H-1B visa has become a contentious point among the two key groups. He is trying to satisfy the conflicting interests of the billionaire tech community, who heavily fund his campaigns, and his 'America First' base. Trump's recent favourable statements on H-1B visas for foreign skilled workers have sparked renewed discussions on the future of this critical programme. The New York Post quoted Trump, "I've always liked the visas, I have always been in favour of the visas.That's why we have them." He added: "I have many H-1B visas on my properties. I've been a believer in H-1B visas. I have used it many times. It's a great program."Trump admitted. Trump has backed Elon Musk and his other wealthy funders from Silicon Valley ( South Africa-born Musk had an H1B visa himself). While tech leaders want a liberal H-1B visa regime, 'America First' hardliners wish for stricter restrictions on immigration at all levels.In his first term, Trump prioritised protecting American citizens' interests, which had significant implications on the H-1B visas. 'America First' advocates argue that H-1B visas take jobs away from American workers. The looming question is, will the Trump's second term may prioritise American workers' jobs, or it could revert to the traditional Republican belief that immigration primarily benefits employers. Debates arose over H-1B visas following Trump's appointment of India-born Sriram Krishnan as his advisor on artificial intelligence. It caused divisions within Trump's team—opponents of the H-1B visa claim that the immigrants take away American jobs. The intriguing question is whether a second Trump term will prioritise jobs for American workers or revert to the traditional Republican stance that immigration is primarily beneficial for employers. Influential supporters like Elon Musk and Vivek Ramaswamy argue that H-1B visas are crucial for addressing the US engineers shortage.Musk, who built his empire, and Vicek Ramasawamy have strongly supported the program. Musk expressed his readiness to go to war over it. They highlight a significant skills gap in the US labour market, particularly in STEM fields. What is an H-1B visa, and why is there such controversy surrounding it? Would India suffer if H-1B visas were eliminated? The visa system for skilled workers from other countries was introduced in 1990 by President Bush to work legally in the US. The visa is for three years. Applicants must have a job lined up with a US-based sponsoring company or institution. Since 2004, the United States has limited the number of new H-1B visas to 85,000 yearly.This cap includes 20,000 visas for international students with advanced degrees from US universities. In



the fiscal year 2023, the US approved just over 386,000 H-1B applications. For the fiscal year 2024, there were 758,994 eligible registrations, an increase from 474,421 in 2023. Most approved applicants work in science, technology, engineering, and mathematics (STEM). The issue is more than just an economic concern; new developments in artificial intelligence and advanced computing technology make it vital for US defence and national security. India receives approximately 72 per cent of H-1B visas, while Chinese citizens account for around 12 per cent.Eliminating country-specific caps could increase job opportunities for Indians in the United States. It is a significant concern for many prospective applicants. Major employers in the tech industry, including Indian companies like Infosys, TCS, HCL, and Wipro, represent 35 per cent of the top 10 beneficiaries of H-1B visas. Beginning with FY 2025, USCIS changed from an employer-based to a beneficiary-centric registration system, following the agency's "serious concerns" noted after the FY 2024 registration period. Amazon, the largest H-1B sponsor, saw a steep decline in approvals, dropping from over 11,000 in 2023 to just above 9,000 in 2024. Major U.S. companies, including tech giants like Amazon and Google, are significantly scaling back their sponsorship of H-1B visas. Indian IT firms, including Infosys and Tata Consultancy Services (TCS), also recorded substantial reductions. Not everyone wants to get rid of the visa system.According to the American Enterprise Institute and the Partnership for a New American Economy, increasing the H-1B visa cap could generate 1.3 million new jobs. It would contribute approximately $158 billion to the US GDP by 2045. H-1B visa holders often add to the workforce instead of taking jobs from US workers. Trump's recent statement about H-1B visas has given hope to many visa seekers, especially Indians.He stated that the US needs skilled and intelligent people and promised more job opportunities. It provides a positive outlook for H-1B visas.H-1B visa holders often complement, rather than compete with, US workers.Now many H-1B visa seekers are hopeful after Trump has sided with Musk. He claimed that there was a need for skilled and intelligent workers. His promise of unprecedented job opportunities offers a positive outlook for those seeking H-1B visas. The Indian government closely monitors any backlash against Indian H-1B visa holders in the US.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM







# 417 రోజులుగా స్టార్ ప్లేయర్ దూరం - ఇప్పుడు అతడిపైనే భారత సెలక్టర్ల ఫోకస్!



మరో
రెండు మూడు రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ, ఇంగ్లాండ్ తో సిరీస్ కోసం జట్లను ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో 417 రోజులుగా జట్టుకు దూరంగా ఓ స్టార్ ప్లేయర్ పై బీసీసీఐ సెలక్టర్లు కన్నేశారని తెలిసిందే. అతడిని ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు ఇంగ్లాండ్ సిరీస్ కోసం ఎంపిక చేస్తారని సమాచారం అందింది. పూర్తి వివరాలు కథనంలోకి వెళ్లి తెలుసుకుందాం.గాయం నుంచి కోలుకున్న టీమిండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న సంగతి తెలిసిందే. జాతీయ జట్టులోకి ఎంట్రీ ఇచ్చేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నాడు. చివరిగా వన్డే వరల్డ్ కప్ 2023లో ఆడాడు. కానీ ఈ మెగా టోర్నీలో చీలమండ గాయమవ్వడం వల్ల లండన్ కు వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆ తర్వాత కోలుకున్న అతడు జాతీయ జట్టులోకి వచ్చేందుకు ప్రయత్నించాడు. దీని కోసం ఫిట్‌నెస్ సాధించి దేశవాళీ క్రికెట్ ఆడడం ప్రారంభించాడు.ఈ నేపథ్యంలోనే రీసెంట్ గా ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం షమీని ఎంపిక చేయాలని సెలక్టర్లు భావించారు. ఆసీస్‌తో చివరి రెండు టెస్టులకు అతడిని తీసుకుంటారనే ప్రచారం సాగింది. కానీ, షమీకి మోకాలిలో వాపు రావడంతో పక్కన పెట్టారు. షమి పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌తో లేడని బీసీసీఐ మెడికల్ టీమ్ తేల్చడం వల్ల అతడు స్వదేశంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు మళ్లీ బీసీసీఐ సెలక్టర్లు షమీపై కన్నేశారని తెలిసిందే. త్వరలోనే జరగనున్న ఇంగ్లాండ్ సిరీస్ కు, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేస్తారని కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది.పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో ఆడబోయే దేశాలు తమ జట్లను ప్రకటించడానికి జనవరి 12 వరకే డెడ్ లైన్ ఉంది. ఈ లోగా తమ జట్ల ఆటగాళ్ల జాబితాను ఆయా దేశాలు వెల్లడించాల్సి ఉంది. జట్టు ఎంపికకు సమయం దగ్గర పడడం వల్ల, టీమ్ ఇండియాకు ఎంపికయ్యే ఆటగాళ్లు ఎవరనే ఉత్కంఠ క్రికెట్ అభిమానుల్లో ఎక్కువైంది.ఈ నేపథ్యంలో జట్టు ఎంపికపై గత కొన్ని రోజులుగా రకరకాల ఊహాగానాలు వినిపిస్తోంది. ఈ క్రమంలోనే టీమిండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమీపై పేరు మరోసారి తెరపైకి వచ్చింది. ప్రస్తుతం బీసీసీఐ వైద్యుల బృందం అతడిని నిశితంగా పరిశీలిస్తోందని తెలిసింది.ఛాంపియన్స్ ట్రోఫీ కన్నా ముందు ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ లో అతడిని ఆడించాలని కూడా బీసీసీఐ భావిస్తోందట. దాదాపుగా ఈ సిరీస్ తో షమీ జాతీయ జట్టులోకి కమ్ బ్యాక్ ఇస్తాడని ఇంగ్లీష్ మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఇంగ్లాండ్ సిరీస్ లో భాగంగా తొలి వన్డే ఫిబ్రవరి 6న నాగ్ పుర్ లో జరగనుంది. ఈ మ్యాచ్ తోనే అతడు భారత జట్టుతో కలుస్తాడని సమాచారం.

# ప్రిక్వార్టర్స్‌లోకి సాత్విక్-చిరాగ్ జోడీ - ప్రణయ్ ముందంజ

మలేసియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 టోర్నీలో సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడీ ప్రిక్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో హెచ్.ఎస్.ప్రణయ్ ముందంజ వేశాడు.భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టి మరోసారి మంచి ప్రదర్శన చేసింది. మలేసియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్-1000 టోర్నీలో ప్రిక్వార్టర్ ఫైనల్ కు అర్హత సాధించింది. తాజాగా జరిగిన ఈ టోర్నీలోని పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాత్విక్, మహారాష్ట్ర ప్లేయర్ చిరాగ్ శెట్టి మూడు గేమ్‌ల పాటు పోరాడాల్సి వచ్చింది. 21-10, 16-21, 21-5 తేడాతో మింగ్ చి లు, కై వి టాంగ్ (చైనీస్ తైపీ)పై విజయం సాధించారు.56 నిమిషాల పాటు సాగిందీ మ్యాచ్. ముందుగా తొలి గేమ్‌ను అలవోకగానే గెలిచిన ఏడో సీడ్ సాత్విక్ జోడీ, ఆ తర్వాత రెండో గేమ్ ను అనవసర తప్పిదాలతో కోల్పోయింది. అయితే మూడో గేమ్‌లో మాత్రం పుంజుకుని ప్రత్యర్థిని చిత్తుగా ఓడించింది.

సింగిల్స్ విభాగంలో మిశ్రమ స్పందనలు

మరోవైపు సింగిల్స్ విభాగంలో భారత క్రీడాకారులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. పురుషుల సింగిల్స్‌లో హెచ్.ఎస్.ప్రణయ్ ముందంజ వేశాడు. మొదటి రౌండ్లో ప్రణయ్ 21-12, 17-21, 21-15తో బ్రయాన్ యాంగ్ (కెనడా)పై విజయం సాధించి ప్రిక్వార్టర్ ఫైనల్ కు అర్హత సాధించాడు. వాస్తవానికి మంగళవారమే ఈ మ్యాచ్ పూర్తి కావాల్సింది. కానీ పైకప్పు లీకేజీ కారణంగా బుధవారం జరిగింది.ప్రియాన్షు రజావత్ 11-21, 16-21తో షై ఫెంగ్ (చైనా)పై ఓడిపోయాడు. మహిళల సింగిల్స్‌లో మాళవిక బాన్సోద్ 21-15, 21-16తో జిన్ వీ (మలేసియా)పై గెలుపొంది ప్రిక్వార్టర్స్‌లోకి అడుగుపెట్టింది. ఆకర్షి 14-21, 12-21తో జూలీ జేకబ్సన్ (డెన్మార్క్) చేతిలో, అనుపమ 17-21, 21-18, 8-21తో పోర్న్‌పవీ చోచువోంగ్ (థాయ్‌లాండ్) చేతిలో పరాజయం పొందారు.

# సంక్రాంతి సినిమాల సెన్సార్ టాక్: ఏ సినిమా ఎలా ఉండబోతోంది?

సంక్రాంతి సీజన్ అనేది టాలీవుడ్ కు జాక్ పాట్ లాంటిది. మినిమమ్ టాక్ వచ్చినా కూడా బాక్సాఫీస్ వద్ద సాలీడ్ కలెక్షన్స్ అందుకోవడం పక్కా. ఇక ఈసారి విడుదలవుతున్న గేమ్ చేంజర్, డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. మూడు చిత్రాల సెన్సార్ రిపోర్టులు రివీల్ అవ్వడంతో సినీ అభిమానులలో ఆసక్తి మరింత పెరిగింది.




**గేమ్ చేంజర్: రన్ టైమ్ 165 నిమిషాలు**

2 గంటల 45 నిమిషాల నిడివి గల గేమ్ చేంజర్ చిత్రం సెన్సార్ కమిటీ నుండి ప్రశంసలు అందుకుంది. రామ్ చరణ్ ద్విపాత్రాభినయం, శంకర్ మార్క్ యాక్షన్ సీక్వెన్సులు ఈ సినిమాకు బలం అవుతాయని తెలుస్తోంది. ముఖ్యంగా రెండు ప్రధానమైన ట్విస్టులు అలాగే అప్పన్న ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ చాలా హైలైట్‌గా నిలుస్తుందట. అంజలి ఎమోషనల్ ఎపిసోడ్ కూడా హైలెట్ అవుతుందని తెలుస్తోంది. ట్రైలర్‌లో కనిపించని కొన్ని కీలక సన్నివేశాలు ప్రేక్షకులకు సర్‌ప్రైజ్‌గా ఉంటాయని సమాచారం. ఇంటర్వెల్ బ్లాక్ సినిమా రేంజ్‌ను మరో స్థాయికి తీసుకువెళ్తుందట. దీంతో ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో భారీ వసూళ్లు సాధించే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

**డాకు మహారాజ్: రన్ టైమ్ 150 నిమిషాలు**

2 గంటల 30 నిమిషాల నిడివి గల డాకు మహారాజ్ సెన్సార్ రిపోర్ట్ కూడా పాజిటివ్‌గా ఉంది. నందమూరి బాలకృష్ణ, బాబీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం మాస్ ఆడియన్స్‌ను మెప్పించడానికి సిద్ధమైందని తెలుస్తోంది. ముఖ్యంగా డాకూ ఎపిసోడ్ బాగా డిజైన్ చేయబడిందని, బాలయ్య పాత్రలోని వైవిధ్యం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని సమాచారం. ఈ సినిమాలో కీలకంగా మారనున్న చిన్నారి పాత్ర ట్విస్ట్ గురించి ట్రేడ్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. పబ్లిక్ రిస్పాన్స్ ఎలా ఉంటుందనేది ఈ సినిమాకు కీలకం కానుంది.

**సంక్రాంతికి వస్తున్నాం: రన్ టటైమ్ 160 నిమిషాలు**

2 గంటల 40 నిమిషాల నిడివి గల సంక్రాంతికి వస్తున్నాం సినిమా మాత్రం పూర్తిగా ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రూపొందింది. వెంకటేష్ నటన, అనిల్ రావిపూడి దర్శకత్వ శైలి క్లిక్కయితే, ఈ సినిమా పెద్ద విజయాన్ని అందుకోవచ్చని టాక్. ఫస్ట్ హాఫ్ పాత్రల స్వభావాలతో ఫన్ క్రియేట్ చేస్తాయట. ఇక సెకండ్ హాఫ్ వెంకీ తో పాటు హీరోయిన్స్ పాత్రలతో సాగే క్రైమ్ డ్రామా కామెడీ మరింత హైలెట్ గా ఉండనున్నట్లు తెలుస్తోంది. క్లైమాక్స్ సన్నివేశాలు వెంకీ మాస్ మానరిజాన్ని అభిమానులకు విజిల్స్ వేస్తూ ఎంజాయ్ చేస్తారని తెలుస్తోంది.మూడు సినిమాలూ వేర్వేరు జోనర్లలో ఉన్నప్పటికీ, పొంగల్ బరిలో ప్రేక్షకుల రుచులకు తగినవిగా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. గేమ్ చేంజర్ ప్యాన్ ఇండియా స్థాయిలో బిజినెస్ చేస్తుండగా, డాకు మహారాజ్ తెలుగు రాష్ట్రాల్లో భారీ ఓపెనింగ్స్ కోసం ఎదురుచూస్తోంది. మరోవైపు, సంక్రాంతికి వస్తున్నాం ఫ్యామిలీ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఈ సంక్రాంతి సీజన్ బాక్సాఫీస్ రిపోర్ట్ ఎలా ఉంటుందో చూడాలి.

# జై హనుమాన్ : మైత్రి వారిపై మరో ఫిర్యాదు



పుష్ప 2 సినిమా విడుదల సమయంలో సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందడంతో హీరో, థియేటర్ యాజమాన్యంతో పాటు నిర్మాతలపైనా కేసు నమోదు అయ్యింది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలు అయిన నవీన్ యెర్నేని, రవి శంకర్‌లపై తొక్కిసలాట కేసు నమోదు కావడంతో పాటు అరెస్ట్ చేసేందుకు పోలీసులు సిద్ధం అయ్యారు. అయితే కోర్టు నుంచి అరెస్ట్‌పై స్టే తెచ్చుకున్నారు. దాంతో తృటిలో జైలుకు వెళ్లడం తప్పించుకున్నారు. మైత్రి మూవీ మేకర్స్ పుష్ప 2 కేసు నుంచి ఇంకా పూర్తిగా బయట పడలేదు. ఈ సమయంలోనే నాంపల్లి క్రిమినల్ కోర్టులో న్యాయవాది తిరుమలరావు ఫిర్యాదు చేస్తూ పిటిషన్ దాఖలు చేశాడు.మైత్రి మూవీ మేకర్స్ వారు ప్రస్తుతం పలు సినిమాలను నిర్మిస్తున్నారు. అందులో ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న 'జై హనుమాన్' సినిమా ఒకటి అనే విషయం తెల్సిందే. తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందిన హనుమాన్ సినిమాకు సీక్వెల్‌గా జై హనుమాన్ రూపొందుతోంది. ఇటీవలే జై హనుమాన్ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యింది. ఆ మధ్య సినిమాలో ఆంజనేయుడి పాత్రను కన్నడ స్టార్ హీరో కాంతార స్టార్ రిషబ్ శెట్టి పోషిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అంతే కాకుండా రిషబ్ శెట్టిని ఆంజనేయుడి గెటప్‌లో చూపించారు. రిషబ్ అద్భుతంగా ఆంజనేయుడి గెటప్‌లో సెట్ అయ్యారంటూ ప్రశంసలు దక్కాయి.జై హనుమాన్‌లో ఆంజనేయుడిగా రిషబ్ శెట్టిని చూపించడంపై తిరుమలరావు ఫిర్యాదు చేశారు. రిషబ్ శెట్టిని ఆంజనేయుడిగా చూపిస్తే భవిష్యత్తులో ఆంజనేయుడి గుర్తించడం సమస్యగా మారుతుంది. అంతే కాకుండా సినిమాలో ఆంజనేయుడిని అవమానిస్తూ కొన్ని సన్నివేశాలు ఉంటాయనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఆంజనేయుడు ఎవరు అంటే రాబోయే తరాల వారు అసలు గుర్తించే అవకాశం ఉండదు. అది హిందూ ధర్మంపై దాడి అంటూ న్యాయవాది తన పిటీషన్‌లో పేర్కొన్నాడు. ఆంజనేయుడి పాత్రతో సినిమాను చేయవద్దని ఆదేశించాలని కోర్టును అడ్వకేట్ విజ్ఞప్తి చేశాడు.ఇప్పటి వరకు మైత్రి మూవీ మేకర్స్ లేదా ఇతర యూనిట్ సభ్యులు ఎవరూ స్పందించలేదు. కోర్టులో ఈ ఫిర్యాదుపై ఎలాంటి వాదనలు వినిపిస్తారు అనేది చూడాలి. గతంలో ఎంతో మంది ఆంజనేయుడి పై సినిమాలు తీశారు, ఎంతో మంది ఆంజనేయుడి గెటప్‌లో కనిపించారు. ఇన్నాళ్లు లేని ఇబ్బంది ఇప్పుడు ఎందుకు అంటూ కొందరు విమర్శిస్తున్నారు. హిందువుల మనోభావాలు దెబ్బ తీస్తున్నారంటూ సినిమా వారిపై ఫిర్యాదు చేయడం ఈ మధ్య కామన్ అయ్యిందని కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జై హనుమాన్ సినిమా ప్రారంభ దశలో ఉండగానే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం కచ్చితంగా ఇబ్బందికర విషయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. విడుదలకు ఇంకా సమయం ఉంది కనుక అప్పటి వరకు ఏం జరుగుతుందో చూడాలి.

# ఇక ఆమె కెరీర్ ముగిసినట్టేనా..?



సౌత్ లో స్టార్ క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్ ఇప్పుడు సినిమాల మీద అంత ఆసక్తి చూపించట్లేదని తెలుస్తుంది. ఆఫర్లు రాక అమ్మడు అలాంటి నిర్ణయం తీసుకుందా అంటే కాదు ఆఫర్లు వస్తున్నా సినిమాలు చేయాలన్న ఇంట్రెస్ట్ పెద్దగా లేదనే కారణంతోనే అమ్మడు ఇలా చేస్తుందని అంటున్నారు. కెరీర్ మొదలు పెట్టిన చాలా కాలం తర్వాత సక్సెస్ ట్రాక్ లోకి వచ్చిన ఈ అమ్మడు ఆన్ స్క్రీన్ సినిమాలతోనే కాదు ఆఫ్ స్క్రీన్ వార్తలతో కూడా హడావిడి చేస్తుంది.స్టార్ తనయురాలైన ఈ అమ్మడి కెరీర్ ఇక దాదాపు ముగిసినట్టే అని చెప్పుకుంటున్నారు. ఇంతకీ ఎవరా హీరోయిన్ అంటే కమల్ గారాల పట్టి శృతి హాసన్ అని తెలుస్తుంది. మ్యూజిక్ కంపోజర్ గా తనలోని ఇంట్రెస్ట్ ను ప్రేక్షకులకు ముందు పరిచయం చేసిన శృతి హాసన్ తెర మీద కథానాయికగా సర్ ప్రైజ్ చేసింది. మొదట్లో కాస్త ఇబ్బంది పడ్డా పవర్ స్టార్ సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. అప్పటి నుంచి కెరీర్ విషయంలో తిరిగి చూసుకోలేదు అమ్మడు.ఐతే సినిమాలు పర్సనల్ లైఫ్ రెండిటిని బ్యాలెన్స్ చేయడంలో కాస్త ఇబ్బంది పడుతూ వచ్చింది శృతి హాసన్. ప్రేమికురాలిగా ఉండటానికి ఇష్టపడే శృతి హాసన్ తన డేటింగ్ వార్తలతో ఎప్పుడు హాలిలిట్ టాపిక్ గానే ఉంటుంది. ఒకానొక దశలో వాటి వల్ల సినిమాలను కూడా నెగ్లెక్ట్ చేసిందన్న వార్తలు వచ్చాయి. ఈమధ్యనే అడివి శేష్ సినిమా డెకాయిట్ లో నటించాల్సి ఉన్నా ఏమైందో ఏమో కానీ ఆమెను కాదని ఇప్పుడు మృణాల్ తో ఆ సినిమా కానిస్తున్నారు.ప్రస్తుతం శృతి హాసన్ సూపర్ స్టార్ రజినికాంత్ కూలీతో పాటుగా సలార్ 2 లో నటిస్తుంది. ఈ రెండు సినిమాలు తప్ప మరో కొత్త సినిమా చేయట్లేదు. శృతి హాసన్ కూడా సినిమాల మీద అంత ఇంట్రెస్టెడ్ గా లేదని టాక్. సినిమాల మీద ఎంతో భక్తి శ్రద్ధలతో ఉన్న కథానాయికలు చాలా మంది ఉండగా కాదంటున్నా శృతి హాసన్ వెంట పడటానికి దర్శక నిర్మాతలు కూడా ఆసక్తి చూపట్లేదు. సో అమ్మడి కెరీర్ ముగిసినట్టే అనిపిస్తుండగా తిరిగి బౌన్స్ బ్యాక్ అవుతుందా లేదా అన్నది చూడాలి. స్టార్ హీరోలందరితో నటించి స్టార్ క్రేజ్ తెచ్చుకున్న శృతి హాసన్ ఇలా సినిమాలను మధ్యలో వదిలేయడం మాత్రం ఆమె ఫ్యాన్స్ కి మింగుడుపడట్లేదని చెప్పొచ్చు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM